



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, మార్చి 5, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా

# అయ్యేదేమీ లేదు

- కాళేశ్వరం అవినీతిని కాంగ్రెస్ కప్పిపుచ్చుతోంది... మీరు తిన్నారు, మేము తింటామనే రీతిలో వ్యవహరిస్తోంది
- తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
- మోదీ గ్యారంటీ అంటే.. గ్యారంటీగా పూర్తయ్యే గ్యారంటీ
- వికసిత్ భారత్- వికసిత్ తెలంగాణ లక్ష్యంగా పెట్టుకొని అభివృద్ధి చేస్తాం
- ఈసారి 400కు పైగా లోక్‌సభ సీట్లలో గెలుస్తామన్న ప్రధాని మోదీ



ఆదిలాబాద్: కుటుంబ పార్టీల ముఖాలు వేర్వేరుగా ఉన్నా వారి చరిత్ర ఒకటేనని.. అబద్ధాలు ఆడటం, దోచుకోవడమనే రెండు అంశాలు వాటి చరిత్రలో తప్పకుండా ఉంటాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తెలంగాణలో టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారినా మార్పేమీ లేదని.. ఇప్పుడు బీఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా అయ్యేదేమీ లేదని విమర్శించారు. ఆ రెండు పార్టీలూ ఒక్కటేనన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగితే కాంగ్రెస్ దానిపై విచారణ చేయకపోగా కప్పిపుచ్చుతోందని ఆరోపించారు. 'మీరు బాగుపడ్డారు.. మేమూ బాగుపడతాం.. మీరు తిన్నారు.. మేమూ తింటాం..' అన్నట్టుగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల తీరు ఉందని విమర్శించారు. సోమవారం ఆదిలాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. అనంతరం బీజేపీ విజయ సంకల్ప సభలో ప్రసంగించారు. వివరాలు మోదీ మాటల్లోనే.. "ఇది ఎన్నికల సభ కాదు.. ఎన్నికల తేదీలు ఇంకా ప్రకటించలేదు. నాకు ఎన్నికలు ముఖ్యం కాదు.. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం.. మీరంతా వికసిత్ భారత్ కోసం ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. దేశ అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల పనులు చేపట్టాం. ఈ పదిహేను రోజుల్లో దేశంలో పలు ఐఐటీలు, ట్రిపుల్‌ఐటీలు, ఐఏఎంలు, ఎయిమ్స్‌లను ప్రారంభించాం. తెలంగాణలో కూడా

(మిగతా 2వ పేజీలో)



## రేవంత్.. మోదీ పెద్దన్న ఎలా అవుతారు?: కవిత సీరియస్

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీని పెద్దన్న అని సంభోదించిన సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కౌంటరిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ పెద్దన్న ఎలా అవుతాడో చెప్పాలన్నారు. కాగా, ఎమ్మెల్సీ కవిత సోమవారం మీడియాతో మాట్లాడుతూ..'ఆదిలాబాద్ సభలో ప్రధాని మోదీని రేవంత్ పెద్దన్న అని సంభోదించారు. దీంతో, బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అని అర్థం అవుతుంది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ.. ఎలా పెద్దన్న అవుతాడని ప్రశ్నించారు. ఇదే సమయంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు

(మిగతా 2వ పేజీలో)



## ఎన్టీఆర్‌కే ఒడిదుడుకులు తప్పలేదు.. మనమెంత?

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల కోసం ఖమ్మం, మహబూబాబాద్ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ఖరారు చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఖమ్మం తరఫున నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత మరోసారి పోటీ చేస్తారని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ ముఖ్యనేతల భేటీ జరిగింది. ఈ భేటీలో కేసీఆర్ స్వయంగా ఈ పేర్లను ప్రకటించారు. "వచ్చే ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ మనమే గెలుస్తున్నాం. ప్రభుత్వానికి ప్రతిపక్షం రుచి చూపిస్తాం. ఎవరూ అధైర్య పడొద్దు. కేడర్ కలిసికట్టుగా వచ్చే ఎన్నికల్లో పని చేయాలి.. ..దళితబంధు ఎన్నికల కోసం తేలేదు. ఒక విజన్ కోసం తెచ్చాను. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. పార్టీని వీడి వెళ్ళే నేతలతో మనకు ఏం నష్టం లేదు. ఎన్టీఆర్‌కే రాజకీయాల్లో ఒడిదుడుకులు తప్పలేదు. మనమెంత!. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీగా ఉన్న టీడీపీ ఘోరంగా ఒడిపోయింది. తిరిగి మళ్లీ పుంజుకుంది. రాజకీయాల్లో ఒడిదుడుకులు వస్తాయి తట్టుకోవాలి. మనకు గ్రౌండ్ లో పరిస్థితి అనుకూలంగా ఉంది. నేతలు కలిసికట్టుగా పార్టీ అభ్యర్థులను గెలిపించాలి. ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావటం లేదు. ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది.. .. మనం ప్రజలకు చేయాల్సింది చేశాం. అయినా ప్రతిపక్ష పాత్ర

(మిగతా 2వ పేజీలో)

## పాడిరంగం అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తాం: మల్లు భట్టి విక్రమార్క



పాడిరంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. డెయిరీ రంగాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. తాము ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక నిధులను కేటాయించామని గుర్తు చేశారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో 50వ పాడిపరిశ్రమ సదస్సు-2024ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు.

## శంభో శంకర.. భోలా శంకర..హర హర మహాదేవ..

# భూలోక కైలాసం కేసరగిరి

- కీసరగుట్ట లేదా కేసరిగిరి అని పిలుస్తారు
- హైదరాబాద్ నగరానికి అత్యంత సమీపం 25 కి.మీ దూరంలో ఉంది
- అతి పురాతన శివుని ఆలయానికి ఎంతో ప్రాధాన్యం ఉంది
- కోరిన భక్తులకు కొంగు బంగారం

2లో





# విద్యపై ఖర్చు భవితకు పెట్టుబడే

## ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేశాం: సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

- 3 నెలల్లోనే 30 వేల ఉద్యోగాలకు నియామకపత్రాలిచ్చాం
- గత ప్రభుత్వం నిరుద్యోగులను విస్మరించిందని విమర్శ
- గుంటూరు కార్పొరేట్ స్కూళ్లలో చదివిన వ్యక్తి తనపై విమర్శలు చేస్తున్నాడని ఎద్దేవా
- సీఎం చేతుల మీదుగా గురుకుల, పోలీసు ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేత

2లో

## ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాల్సిందే..

- కాంగ్రెస్ సర్కారు మాట నిలబెట్టుకోవాలి: కేటీఆర్
- అప్పట్లో ఎల్ఆర్ఎస్‌తో దోచుకుంటున్నారని మమ్మల్ని తప్పుబట్టి ఇప్పుడు మీరు దోపిడీ చేస్తున్నారా?
- ఎల్ఆర్ఎస్‌పై కోమటిరెడ్డి వేసిన కేసు ఏమైంది?
- రేవంత్, భట్టి, ఉత్తమ్, సీతక్కల మాటలు ఏమయ్యాయి?




2లో



2లో

## 'కాళేశ్వరం' బాధ్యులపై

# చర్యలు షురూ

- హైకోర్టుకు తెలిపిన ఏజీ
- కుంగుబాటుకు బాధ్యులైన అధికారులను తొలగిస్తాం
- ఎన్‌డీఎస్‌ఏ కమిటీ నివేదిక తర్వాత మరిన్ని చర్యలు
- న్యాయ విచారణ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం

# శంభో శంకర.. భోలా శంకర..హర హర మహాదేవ..

# భూలోక కైలాసం కేసరగిరి

**కీసరగుట్ట లేదా కేసరిగిరి అని పిలుస్తారు**


**హైదరాబాద్ నగరానికి అత్యంత సమీపం 25 కి.మీ దూరంలో ఉంది**

**అతి పురాతన శివుని ఆలయానికి ఎంతో ప్రాధాన్యం ఉంది**

**కోరిన భక్తులకు కొంగు బంగారం**









**విష్ణుకుండినుల రాజధాని కేసరి గిరి...**
**శ్రావణమాసం,కార్తీక మాసం,**
**మహాశివరాత్రి పర్వదినాల్లో రాష్ట్రంలోని**
**నలుమూలల నుండి లక్షల సంఖ్యలో**
**భక్తులు ఇక్కడకు వచ్చి ఆ దేవదేవుడి దర్శనం చేసుకుంటారు.**

### క్షేత్ర పురాణం

బ్రాహ్మణుడైన రావణుడిని సంహరించిన అనంతరం సీతా సమేతంగా శ్రీరాముడు అయోధ్య నగరానికి పయనమయ్యారు. బ్రాహ్మణ హత్యా పాపాన్ని పోగుట్టుకునేందుకు రుషుల సూచనల మేరకు శ్రీరాముడు పలు ప్రాంతాల్లో శివలింగ ప్రతిష్ఠాపనలు చేయ సంకల్పిస్తాడు.శ్రీరాముడు సీతా హనుమత్సమేతంగా ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడి ప్రకృతిని చూసి పరవశించి శివలింగం ప్రతిష్టించాలని సంకల్పించారు.మహర్షులు సుముహూర్తం నిర్ణయించగా శ్రీరాముడు శివలింగాన్ని తెచ్చేందుకు హనుమంతుడిని కాశీ (వారణాసి)కి పంపాడు.హనుమంతుడు కాశీకి వెళ్ళి అక్కడ ఉన్న లక్షలాది శివలింగాల్లో ఒకదాన్ని ఎంచుకోలేక నూటొక్క శివలింగాలను తీసుకుని ఆకాశమార్గాన తిరుగు ప్రయాణమయ్యాడు.మహర్షులు నిర్ణయించిన సుమూహూర్తం దగ్గర పడుతున్నా హనుమంతుడు ఎంతకీ రాకపోవడంతో శ్రీరాముడు ఇసుక(సైతక)తో లింగాన్ని తయారుచేసి ఈశ్వరుడిని ప్రార్థించగా శంకరుడు ప్రత్యక్షమై స్వయంభుగా వెలిశారు. సీతారాములు ఎంతో సంతోషంతో ఆ శివలింగాన్ని సుముహూర్త సమయానికి ప్రతిష్టించారు.సాక్షాత్తు శ్రీరాముడిచే ప్రతిష్టించబడిన శివలింగం కావడంతో 'శ్రీ స్వయం భూ రామలింగేశ్వర స్వామి'అని పేరు వచ్చింది.నూటొక్క లింగాలతో అక్కడికి చేరుకున్న ఆంజనేయుడు శ్రీరాముడితో ఆ లింగాలలో ఏదో ఒక లింగాన్ని ప్రతిష్టించు స్వామి మిగిలిన లింగాలను కాశీలో వదిలివేసి వస్తాను అని కోరాడు.శ్రీరాముడు హనుమా నువ్వు రావటం ఆలస్యమైంది.మహర్షులు నిర్ణయించిన సుముహూర్తం దాటిపోతుండడంతో ఈశ్వరుడిని ప్రార్థించగా ఆయన అనుగ్రహించిన లింగాన్ని ప్రతిష్ఠించాను అని బదులిచ్చాడు.తాను తెచ్చిన నూటొక్కలింగాలు ప్రతిష్ఠకు పనికిరాలేదన్న బాధతో హనుమంతుడు ఆ లింగాలను తన తోకతో చుట్టి విసి అలక వహిస్తాడు.ఆ లింగాలన్నీ ఈ పరిసర ప్రాంతాలలో అక్కడక్కడా పడ్డాయి.అయితే శ్రీరామచంద్రుడు ఆంజనేయుడు చేసిన చేష్టలకు కోపగించుకోకుండా చిరునవ్వుతోనే అనుగ్రహించి దగ్గరకు పిలిచి వరమిచ్చారు.ఆలయంలో ఈశ్వర దర్శనానికి ముందే నువ్వు తెచ్చిన శివలింగాలను భక్తులు దర్శిస్తారు.ఆ తరువాతే శ్రీ రామలింగేశ్వరునిని దర్శించుకుంటారు అని వరమిస్తాడు.అంతేకాకుండా కేసరి పేరు మీదుగా "కేసరిగిరి"గా ఆ ప్రాంతం పిలువబడుతుందని అనుగ్రహించాడు.( కేసరిగిరిగా పెట్టిన పేరు కాలక్రమంలో కీసరగిరి,కీసరగుట్టగా మారిపోయింది).దీంతో ఆంజనేయుడు తనలో వున్న బాధను తొలగించుకుని,రాముని ముందు సంతోషంగా క్షేత్రపాలకుడుగా మారిన హనుమంతుడు తాను విసిరిన శివలింగాల్లో ఒకదాన్ని స్వామి వారి వామ భాగంలో ప్రతిష్ఠించాడు.ఆ ఆలయాన్ని మారుతీ కాశీవిశ్వేశ్వర ఆలయం అంటున్నారు.కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం పశ్చిమ అభిముఖంగా ఉండటం ఇక్కడ విశేషం. గర్భాలయంలోని మూల విరాట్టుకు నిత్యం భక్తులు పాలు,పెరుగు,పంచామృతాలు,శుద్ధ జలంతో చేసే అభిషేక పదార్థాలు స్వామివారి కుడి భాగం వైపునకు వెళ్తాయి. ఈ పదార్థాలన్నీ ఎక్కడికి వెళ్తాయో ఇప్పటికీ ఎవ్వరికి తెలియదు.



### ఆలయ విశేషాలు...సందర్శన స్థలాలు

ముఖమండపంలో శ్రీస్వామివారికి కుడి,ఎడమలుగా రెండు ఉపాలయాలు వున్నాయి.కుడివైపు వున్న ఉపాలయంలో పార్వతీదేవి,ఎడమవైపు వున్న ఉపాలయంలో శివగంగాదేవి దర్శనమిస్తారు.ఈ మండపానికి కుడివైపున్న వేదికపై ఆంజనేయుడు,వినాయకుడు,శివలింగము, ఎడమ వైపున్న వేదికపై వల్లీదేవసేనా సమేత కుమారస్వామి దర్శనమిస్తారు.ధ్వజస్థంభంతో కాలభైరవుడిని సేవించుకోవచ్చు.స్వామికి ఎదురుగా నందీశ్వరుడు గంభీరముద్రలో దర్శనమిస్తాడు.రాహుకేతు పూజలు కూడా ఇక్కడే ప్రత్యేకం.భక్తులు ఈయనను కోరికలు తీర్చే తండ్రిగా భావిస్తారు.ఆలయానికి ప్రాంగణం వెలుపల ఎక్కడ చూసిన శివలింగాలే కనిపిస్తాయి.(ఆంజనేయుడు ఈ లింగాలనే చెల్లాచెదురుగా విసిరేయడంతో ఇవి ఇలా దర్శనమిస్తున్నాయి). విష్ణుకుండినుల రాజధాని కేసరి గిరి... క్రీస్తుపూర్వం నాలుగవ శతాబ్దంలో విష్ణుకుండియునులు కీసరగుట్టను రాజధానిగా చేసుకుని పరిపాలన సాగించినట్లు చారిత్రక శాసనాల ద్వారా అవగతం అవుతుంది. పురాతత్వ శాఖ చేపట్టిన త్రవ్వకాలలో విష్ణు కుండీనుల కాలం నాటి పలు అవశేషాలు బయటపడ్డాయి.శివరాత్రి పర్వదినాల్లో భక్తులు ఇక్కడ వేలకొద్దీ వస్తుంటారు.హైందవ సంప్రదాయంలో శ్రావణమాసానికి ఎంతో పరమ శివుడు క్షీరసాగర మధనంలో వెలువడిన హాలాహలాన్ని శ్రావణమాసంలోనే సేవించి నీలకంఠుడైనాడని పురాణాలు చెబుతున్నాయి. శ్రావణ మాసంలో శివారాధన చేస్తే భోలాశంకరుని కరుణా కటాక్షాలు లభించి మనోసిద్ధి ఫలిస్తుందని పండితులు అంటున్నారు. శ్రావణ సోమవారం శివాలయాలను దర్శించుకోవడం ద్వారా పుణ్య ఫలితాలు చేకూరుతాయని నమ్ముతారు. అలాంటి శివాలయాల్లో ముఖ్యమైనది హైదరాబాద్ నగరానికి అత్యంత సమీపంలో ఉన్న అతి పురాతనమైన,ప్రాముఖ్యత గల సుప్రసిద్ధ శైవ క్షేత్రం కేసర గిరి...(కీసరగుట్ట).

# భక్తుల సుఖ సంతోషాల కోసమే సప్త దేవత విగ్రహాల ప్రతిష్ట

**మహర్షి రమణానంద**









చౌటుప్పల్, వార్త మిర్రర్ : భక్తుల కష్ట నష్ట దు:ఖ బాధలు తొలగి సుఖశాంతులు, అష్టైశ్వరం కలగడానికి సప్త దేవతా విగ్రహాలను ప్రతిష్టించినట్లు శివ శక్తి శిరిడిసాయి అనుగ్రహ మహాపీఠం మహర్షి రమణానంద తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, నాగిరెడ్డి పల్లి గ్రామం లోని శివ శక్తి శిరిడిసాయి అనుగ్రహ మహాపీఠం ఆవరణలో సప్తదేవతలైన 7 అడుగుల శ్రీ కాశీ విశాలాక్షి, శ్రీ శివగామి మహాదేవి, శ్రీ నటరాజస్వామి, శ్రీ లక్ష్మిదేవి, శ్రీ మహావిష్ణు, శ్రీ సరస్వతీ దేవి, శ్రీ బ్రహ్మదేవుని ప్రతిష్ఠలు మరియు తాంత్రిక సిద్ధగురువుల ప్రతిష్ఠలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాయంత్రం సప్తదేవతల, తాంత్రిక సిద్ధగురువుల సంతుష్టికై మహర్షి హవనం చేశారు. 11 రకాల, 11 లోహ శివలింగాలకు అధివాసాలు, శయ్యాధివాసం జరిగింది. అనంతరం నిత్యాన్నదానంలో భక్తులు పాల్గొన్నారు.

## 6వ తేదీన భువనగిరి పార్లమెంట్ స్థాయి దండోరా సమావేశానికి మంద కృష్ణ మాదిగ రాక

**మంద కృష్ణ మాదిగ పర్యటన ను జయప్రదం చేయండి**

**మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి**




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 04 : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్ నాయకులు ఈనెల 6వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సదస్సుకు ముఖ్యఅతిథిగా మహాజన నేత ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సదస్సు జయప్రదం చేయడం కోసం తమ తమ మండలం నుండి ఎమ్మార్పీఎస్ , ఎం జె ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలను, పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరుతున్నాము.



## మండలంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్‌రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పన కోసం, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కృషి చేయనున్నట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి తెలిపారు. మహ్మదాబాద్ గ్రామంలో సిసి రోడ్ ప్రారంభం లో మండల ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణారెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూర్ సతీష్, మహ్మదాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ నల్లబోతు సురేష్ యాదవ్ , మాజీ సర్పంచ్ మల్లేపల్లి సునీత ప్రముఖ రెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి ముత్యాల విజయ్ కుమార్ మునగల గోవర్ధన్ రెడ్డి సింగల్ విండో ముత్యాల అంజయ్య ముత్యాల చంద్రయ్య ,మహేష్ యాదవ్ మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.





# రాచకొండ భూములను కాపాడాలి

**ప్రజోపయోగ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా చూడాలి**

**కలెక్టర్ కి వినతి - రాచకొండ రవి నాయక్**

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 4 ( వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల రాచకొండలో కొనసాగుతున్న అక్రమాలపై విచారణ జరిపించి, ప్రభుత్వ భూములు అసైన్మెంట్, సీలింగ్, దేవాలయ అడవి శాఖ , గిరిజన భూములను అక్రమార్కుల నుండి రక్షించి పేదలకు భూములను పంచాలి. పై విషయం తమంతో మనవి చేయునది ఏమనగా, సంస్థాన్ నారాయణపుర్ మండలము, నుండి వరకు మరియు 32, 33, 34, 35, రాచకొండ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబరు.. 36, 37, 38, 39, 43, 76, 78, 82, 83/5. 84/5, 273/సి లలో వేలది ఎకరాలలో రాచకొండ భూములు విస్తరించి యున్నాయి. ఇందులో ప్రభుత్వ, అటవీశాఖ, అసైన్మెంట్, సీలింగు, ప్రయివేటు భూములు ఉన్నాయి. రాచకొండ గిరిజన గ్రామానికి ప్రక్కనే ఉన్న సర్వేనెంబరు 23, 24, 25, 26 లలో గ్రామ పంచాయితికి సంబంధించిన మాములను కొళ్ళగొట్టినారు. అక్రమార్కులు తమ ఇష్టానుసారంగా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. 2007 సంవత్సరములో ఓషియన్ ప్రెస్టేజ్ రియల్ ఎస్టేట్ సంస్థ 925 ఎకరాలలో వెంచర్లను ఏర్పాటు చేసింది. ఈ వెంచర్ నుండి 10% భూములను గ్రామపంచాయితికి కేటాయించింది. ఇట్టి 90 ఎకరాల భూమిని అక్రమార్కులు కన్నెసి కబ్జాలు చేసి అక్రమార్కురలు అమ్ముకున్నారు. సర్వేనెంబరు 82, 83/సి, 84,5 లలో మంచాల మండలము, ముక్కునూరు గ్రామానికి చెందిన భూస్వాములు ఇటికాల రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు 1500 ఎకరాల భూములు కల్గియున్నారని తెలుస్తుంది. భూపరిమితి చట్టానికి లోబడి వారి కుటుంబానికి పోను సుమారుగా 500 ఎకరాలకు పైగా రెకరాలకు భూములు వివిధ సర్వేనెంబరులలో నుంచి ప్రభుత్వానికి అప్పచెప్పారు. ఒక్కొక్క సర్వేనెందులలో వందల ఎకరాల భూములు ఉండటం వల్ల ఇటీవల "ధరణి" యాప్లో భూయజమానులుగా ఇటీకాల వంశస్తుల పేర్లు వస్తున్నాయి. వీటిని ఆసరా చేసుకొని బి.ఆర్.ఎస్. పార్టీకి చెందడిన బడుగుల లింగయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బినామీలు కూడా ఉన్నారు, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, వంగాల యాదిరెడ్డి లకు చెందిన కొందరు భూయజమానులతో కుమ్మక్కై సీలింగ్ భూములను కాజేసినారు. ఇలా అక్రమ పద్ధతులలో కాజేసిన భూములను పట్టాలుగా మార్చుకొని కోట్ల రూపాయలు రియల్ ఎస్టేట్ వ్యాపారులను అమ్ముకున్నారు. రాజు వారసులైన జహర్షి ఉన్నిసాబేగంక రాచకొండలోని 273, 283, 284, 28గ్ సర్వేనెంబర్లలో 200 ఎకరాల భూములు ఉన్నాయి. భూపరిమిా చట్టానికి లోబడి 80 ఎకరాలను ప్రభుత్వానికి దాఖలు చేసినారు. ఇట్టి భూములను బి.ఆర్.ఎస్. పార్టీ నాయకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకున్నారు.

- కే రవీందర్ నాయక్



## భూగర్భ జలాలు తగ్గిపోవడంతో ఎండుతున్న వరి చెన్లు లబోదిబో మంటున్న అన్నదాతలు.

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 4

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అనేక గ్రామాలలో భూగర్భ జలాలు తగుముఖం పట్టడంతో వరి చేన్లు ఎండిపోతున్నాయి, అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టి పంట పొలాలుఎండిపోవడంతోఅన్నదాతలులబోదిబోమంటున్నారుపులిగిల్ల చిత్తాపురం గ్రామలలోఎండిపోయిన వరి చేన్లు ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తే వాతావరణ పరిస్థితులు అనుకూలించగా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పంట పొలాలకు సరియైన నీరు అందకపోవడంతో వరిపొలాలు ఎండిపోతున్నాయి. రైతులు గొర్లను పశువులను ఎండిన వరి చేలను మేపుతున్నారు. దిక్కుతోచని స్థితిలో రైతన్నలు బోరుమంటూ విలపిస్తున్నారు. ఇలాగే పంట పొలాలు వెండిపోతే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోవాల్సిందని అంటున్నారు.

## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 4


కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ గ్యారంటీలలో భాగంగా విద్యుత్ గురించి 200 యూనిట్లు ఫ్రీగా ఇస్తామని మేనిఫెస్టో పెట్టడం దానిని వెంటనే ఆచరణలను పెట్టి విద్యుత్,వినియోగదారులు పేద ప్రజలపై భారం పడకుండా జీరో బిల్లులో భాగంగా సోమవారం నాకు జీరో బిల్లు వచ్చిందని ఎంతో ఆనందంగా ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట కట్టుబడి పేద ప్రజల వినియోగదారుల ఆశలు నెరవేర్చారని వారందరి తరఫున కృతజ్ఞతతెలుపుతున్నామని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన వినియోగదారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆనంద వ్యక్తం చేశారు.



## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు షురూ..మార్చి 11నుంచి 21 వరకు ముహూర్తం ఖరారు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభక్తజన బాంధవుడు లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాలు మార్చి 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ప్రారంభం నాటికైనా కొండపైన ఎండలకు ఉపశమనం పొందేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ముక్కోటి దేవతలు ఆహూతులుగా లోకకల్యాణం.. విశ్వశాంతి కోసం అంగరంగవైభవంగా 11రోజుల పాటు జరిగే లక్ష్మీనరసింహుల తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు మార్చి 11న స్వస్తివాచనంతో ప్రారంభమై.. 21న అష్టోత్తర శతఘ టాభిషేకం ..శృంగార డోలోత్సవంతో పరిసమా ప్తమవుతాయి. ఈ ఉత్సవాల నిర్వహణకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లను చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వేసవిలో భక్తులు ఇబ్బంది పడకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు: వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్రామకృష్ణారావు ఆలయ ఈవో వేసవిలో భక్తులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం. కొండపైన వైట్ పెయింట్‌తోపాటు కార్పెట్లు కూడా ఏర్పాటు చేయనున్నాం. వీఐపీ దర్శనాల కోసం విచ్చేసే భక్తుల కోసం చలువపందిళ్లు ఏర్పాటుచేస్తున్నాం. కొండపైన శివాలయం ముందుకు భక్తులు నడిచే దారిలో చలువపందిళ్లు వేయనున్నాం. అవసరమైతే కార్పెట్‌లు కూడా ఏర్పాటు చేస్తాం. తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తాం. అవసరమైన ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్‌లు అందుబాటులో ఉంచుతాం. అని అన్నారు



## ఉపాధి హామీ కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలి ఎంపీటీసీ గోవిందుల లావణ్య-జలపతి వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 4

గొల్లపల్లి మండలం లక్ష్మిపూర్ గ్రామంలో పెద్దగుట్ట వద్ద జరుగుతున్న ఉపాధిహామీ పనులను జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణరెడ్డి, స్థానిక ఎంపీటీసీ గోవిందుల లావణ్య-జలపతి పరిశీలించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలతో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి మాట్లాడుతూ కూలీల వేతన చెల్లిపులో జాప్యం జరుగుతున్నదని నెలల తరబడి కూలి డబ్బుల కోసం ఎదిరి చూడాల్సి వస్తుంది అన్నారు. గతంలో వారవారం వేతన చెల్లింపు జరిగేదని ఇప్పుడు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని అన్నారు. ఉపాది పనులకు వచ్చేవారు నిరుపేద కూలీలే కాబట్టి వేతన చెల్లింపు విషయంలో జాప్యం జరగకుండ చూడాలని అంబుడ్స్ మెన్ అధికారిని ఎంపీటీసీ లావణ్య జలపతి కోరారు. గతం లో ఉపాధి హామీ పని అంటే పండగల ఉండేది అని ఇప్పుడు ఉపాధి హామీ పని అంటేనే దండగల ఉంది అన్నారు. ఉపాధి హామీ పనికి రావడానికి గ్రామాల్లో ప్రజలు విముఖత చూపుతున్నారాని లావణ్య జలపతి వాపోయారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి, గ్రామస్థులు ఆకుల సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## కలెక్టర్ కార్యాలయం ముందు డి .వి.ఆర్ రియల్ ఎస్టేట్ వెంచర్ బాధితుల ధర్నా

### బాధితులని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

### వారికి ప్రాణ రక్షణ కల్పించండి : భూక్య సంతోష్ నాయక్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డివిఆర్ వెంచర్ బాధితుల ధర్నా కార్యక్రమం నిర్వహించారు భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో డి వి.ఆర్ వెంచర్ లో 121 మంది బాధితులు, వడపర్తి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 503, 507, ,509, 510, 521, 522, 523, 524, 530,532, మొదలగు సర్వేనంబర్ లలో మొత్తం 14.20 ఎకరాల భూమి లో ప్లాట్ ని చేసి డి వి ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీ యజమాని వెంకటేశ్వర్లు హైదరాబాద్ వారి నుండి వడపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్లాట్లను మేము రిజిస్ట్రేషన్ చేసుకున్నాము, వెంకటేశ్వర ద్వారా మాకు రిజిస్ట్రేషన్ అయిన భూములను, ఈదులకంటి దయాకర్ రెడ్డి తండ్రి రంగారెడ్డి మర్యల గ్రామస్తుడు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నాడు, భూమికి రైతుబంధు కూడా పొందుతున్నాడు, అతను దొంగ పట్టా పొందిన పాస్ బుక్ సర్వేనెంబర్ %ు%30050030689 మేము అతను పట్టా చేసుకున్న విషయం మాకు తెలియదు, మేము ప్లాట్ వద్దకి వెళితే అక్కడ మా ప్లాట్ యొక్క హద్దు రాళ్ళను కూల్చి,మా ప్లాట్ చూడు ఫైన్సింగ్ వేసి ఉన్నది ,ప్లాట్ దగ్గరకి వెళ్ళినవ్వకుండా దయాకర్ రెడ్డి తన అనుచరులతో మా మీదికి దాడులకు దిగుతున్నాడు, రౌడీలా పేరు చెప్పి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు, తేదీ 25-12024 రోజున కూడా మేము మా ప్లాట్ దగ్గరికి వెళ్ళగా మా ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేసి ఉన్నది, మేము అక్కడికి వెళ్తే అతను అందుబాటులో లేడు, ఇట్టి విషయాన్ని బోనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ మరియు కలెక్టర్ కి డీసీపీ కి మేము ఫిర్యాదు చేయడం జరిగింది. మాకు ఎక్కడ కూడా న్యాయం జరగకపోవడంతో ఈరోజు బాధితులం అందరం కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, కావున మా యందు దయ తలచి మా యొక్క న్యాయం అయిన ప్లాట్స్ ని మాకు ఈ ఇప్పించగలరని, దయాకర్ రెడ్డి గతంలో అనేక కేసులు కూడా అతని పైన ఉన్నాయి, మాది నాన్ లోకల్ కాబట్టి మమ్మల్ని చంపేస్తాం అని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు, కావున అక్రమంగా పట్టా చేయించుకున్న దయాకర్ రెడ్డినీ అదేవిధంగా డివిఆర్ వెంచర్ యజమాని వెంకటేశ్వరరావు మీద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని మనవి, దయాకర్ రెడ్డి మమ్మల్ని ఇంకొకసారి ప్లాటు దగ్గరికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నాడు, నాకు రాజకీయ నాయకుల అండదండ ఉంది మీరు ఎవరికీ చెప్పుకుంటారో చెప్పు అని మమ్మల్ని అనేక విధాలు ఇబ్బంది పెడుతున్నారు, అదే విధంగా అతనిపై చర్యలు తీసుకొని 121 మంది బాధితులమైన మాకు న్యాయం చేయగలరని బాధితులు వేడుకున్నారు, బాధితులకు న్యాయం జరిగేంతవరకు వాళ్ళ పక్షాన పోరాడుతాం అని వడపర్తి గ్రామ స్థానికులు మరియు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ మద్దతుగా నిలిచారు ఈ కార్యక్రమంలో డివిఆర్ వెంచర్ లో ప్లాట్ తీసుకున్న బాధితులు మరియు లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, సంధార్ నాయక్, మరియు బాధితులు పాల్గొన్నారు

## ప్రజా పాలన అప్లికేషన్లు ఏమైనయ్ రెండు నెలలు గడుస్తున్న పత్తాలేని డేటా

### అప్లికేషన్లపై ఇప్పటికీ క్లారిటీ ఇవ్వని రేవంత్ రెడ్డి సర్కార్

### యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అప్లికేషన్లు తీసుకొని రెండు నెలలు కావస్తున్న అప్లికేషన్లపై ఇప్పటికీ క్లారిటీ ఇవ్వని రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు ర్యాకల శ్రీనివాస్ . కోటికి పైగా అప్లికేషన్ల డేటా ఏమైంది.? ఎక్కడుందో.? ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలకు బాగా పనిచేస్తున్నట్లు కనిపించాలని కొందరి హడావిడి చేస్తుంటారు చేయడానికి ఏమీ లేకపోయినా ఉరుకులు పరుగులు పెడుతూ ఉంటారు ఇది చూసిన వాళ్ళు నిజంగానే ఆయన ఎంతో కష్టపడుతున్నాడు అని భ్రమపడతారు. అచ్చం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ పనితీరు అలాగే ఉన్నట్లుగా అనిపిస్తుంది అన్నారు. అధికారంలోకి వచ్చి రాగానే ప్రజాపాలన అప్లికేషన్ల పేరుతో చేసిన హంగామా అంతా ఇంతా కాదు అని అన్నారు. ఇప్పటికి రెండు నెలలు అవుతున్న అప్లికేషన్ల అతి గతి లేదు అని విమర్శించారు. తెలంగాణ పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీలు అందుతాయో లేదో కూడా తెలియని గందరగోళం పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారని విమర్శించారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## ధర్మపురి అరవింద్ కి ఎంపీ టికెట్ కేటాయించిన సందర్భంగా బీజేపీ శ్రేణుల సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 4ధర్మపురి అరవింద్ కి ఎంపీ టికెట్ కేటాయించిన సందర్భంగా బీజేపీ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో సింగారావుపేట గ్రామంలో స్వీట్లు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు, ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ సూపరిపాలన దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని నరేంద్రమోడీ ని బలపరిచే దిశగా కార్యకర్తలు అందరూ కృషిచేసి నిజామాబాదు ఎంపీగా ధర్మపురి అరవింద్ ని గెలిపించాలని, ఒక్క అవినీతి మరక కూడా లేకుండా అరవింద్ ఈ 5సంవత్సరాలు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి పరిపాలన అందించారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, సింగిరెడ్డి రాజేందర్ రెడ్డీ,కార్యదర్శి లు గొడ్డండ్ల రాజశేఖర్, ఏనుగు రవీందర్, నాయకులు కంటే భూమేష్, గాజోజి లక్ష్మణ్, కోరిపు రమేష్, పుప్పాల రాజారెడ్డి, ముడపెల్లి వేణు, అరిపెల్లి శంకర్, శివ, చిన్నరెడ్డి, మధు, రాకేష్, రాజేష్, ప్రతాప్ రెడ్డీ, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



## కరాటేలో రాయికల్ మండల విద్యార్థుల ప్రతిభ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 4

మంచిర్యాల జిల్లా మందమర్రిలో అల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ 7వ నేషనల్ లెవల్ కరాటే అండ్ కుంగ్ ఫు ఓపెన్ చాంపియన్ షిప్ పోటీలు కియో జపాన్ సోటోకన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో రాయికల్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, ప్రవీణ్ వద్ద శిక్షణ పొందిన 12 మంది విద్యార్థులు స్పారింగ్, కటాస్ అంశాలలో బంగారు, వెండి పతకాలు సాదించగా వీరికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేశారు. పతాకలు సాదించిన సుశాంత్, శశాంక్, హంసిత్, దీక్షిత్, కండ్లపల్లి శశాంక్, యశ్వంత్, కే.సాత్విక్, ప్రహర్షిత, శాన్వి, సాహితీ, వి. సాత్విక్, శ్రీకృతి, నేహలను పలువురు అభినందించారు




## ప్రగతి హై స్కూల్ లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 4రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడలు కబడ్డీ, ఖోఖో,అథ్లెటిక్స్ తదితర క్రీడలను మున్సిపల్ చైర్మన్, ఎమ్మార్వో, జెడ్పిటిసి ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులతో పరిచయం, జాతీయ పతాకాన్ని ఒలంపిక్స్ పతాకాన్ని ఎగురవేసి, క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వ ముతోపాటు, మానసిక ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు,క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. జెడ్పిటిసి జాదవ్ అశ్విని మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లలలో గెలవాలనే తపన పెరుగుతుందని అన్నారు. అనంతరం క్రీడల్లోని విజేతలకు మెడల్స్ తో పాటు విన్నర్, రన్నర్ ట్రోఫీలను అందజేశారు.విద్యార్థినిలు ప్రదర్శించిన పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, పాఠశాల అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్,రెండవ వార్డు కౌన్సిలర్ కన్నాక మహేందర్,ప్రెస్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షుడు చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, జేఏసీ సభ్యుడు కిరణ్ రావు, గోపాల్ రెడ్డి, పాఠశాల పోషకులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మానియా యూనివర్సిటీలో సీపీఎస్ అమలుచేయాలి ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 4... కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను వెంటనే అమలు చేయాలని కోరుతూ.. అధ్యాపకులు ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాల సెమినార్ హాల్‌లో సమావేశయ్యారు. ఈ పెన్షన్ స్కీమ్‌ను సాధించడానికి పలు రూపాలలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా అధ్యాపకులు తెలిపారు. దీనిపై వర్సిటీ అధికారులు వెంటనే స్పందించాలన్నారు. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో, ప్రభుత్వ సంస్థల్లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలవుతున్నది. కానీ ఉస్మానియా యూనివర్సిటీలో మాత్రం ఎల్ఐసీ లింక్‌డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేస్తున్నది. అధ్యాపకులంతా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను అమలుచేయాలని అనేకసార్లు విన్నపాలు చేసినా యూనివర్సిటీ ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయం. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని కోరుతూ సుమారు 60 మంది అధ్యాపకులు సమావేశమై రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలు, కార్యాచరణ పై చర్చించారు. ఈ ఉద్యమానికి నిర్దిష్ట కార్యాచరణ రూపొందించుకున్నారు. వర్సిటీ అధికారులు పరిపాలనా పరంగా తీసుకోవాల్సిన నిర్ణయాలను వివిధ కారణాల వల్ల ఈ సమస్య మరింత జటిలమైంది. అధికారుల అలసత్వం వల్ల పదవీ విరమణ పొందుతున్న అధ్యాపకులకు ఇది శాపంగా మారింది. ప్రతీ అధ్యాపకుడు ప్రతీ నెల దాదాపు రూ. వేల పెన్షన్ కోల్పోతున్నాడు. కాబట్టి ఓపెన్ పెన్షన్ సిస్టస్ (ఓపీఎస్)లేకున్నా సీపీఎస్‌ను అయినా అమలు చేయాలనే నినాదంతో అధ్యాపకులంతా ఐక్యమయ్యారు. మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు లాంటి విశ్వవిద్యాలయాల్లో అధ్యకులు పదవీ విమరణ పొందితే సీపీఎస్ ద్వారా కనీసం రూ. 40 లక్షలకు పైగా లబ్ధి పొందుతున్నారు. ఇక్కడ మాత్రం రూ. 10 లక్షలు కూడా ఎల్ఐసీ లింక్‌డ్ స్కీం ద్వారా వచ్చే పరిస్థితి లేకపోవడం పట్ల అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఔటా ఇతర మార్గాల ద్వారా ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లాం. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చేలా వ్యవహరించాల్సిన వర్సిటీ అధికారులు నిర్లక్ష్యం వల్ల సమస్య మరింత సంక్లిష్టంగా మారిందని అధ్యాపకులు ఆరోపించారు. కనుక వర్సిటీ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఉద్యోగులకు మేలు చేసేలా సీపీఎస్‌ను అమలు చేయించే బాధ్యత తీసుకోవాలన్నారు.

# ఆర్ట్స్ కాలేజ్ కు ఘణకీర్తిని తీసుకువచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేశాము.. ఆర్ట్స్ కళాశాల నూతన ప్రిన్సిపల్ ప్రొ. కుతాడి అర్జున్ రావు




సికింద్రాబాద్ వార్త మిర్రర్ మార్చి 4 .. పరిశోధక విద్యార్థుల కోసం, ఆర్ట్స్ విద్యార్థుల కోసం సమాజానికి అవసరమయ్యే స్కిల్స్ ఓరియెంటెడ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను సిద్ధం చేశామని ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అండ్ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ కె. అర్జున్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అర్జున్ రావు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే న్యాయంతో కూడిన సామాజిక తెలంగాణ అనే నినాదం తో నూతన ఒరవడితో ముందుకెళ్తానని తెలిపారు. ఆర్ట్స్ ఉనికి ప్రమాదంలో ఉండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. తాను చదువుకున్న కళాశాలలోని అధ్యాపకుడిగా పనిచేయడం ఎంతో గొప్పగా ఉందని చెప్పారు. అటువంటిది ఆ కళాశాలకే ప్రిన్సిపల్ గా పనిచేయడం అనిర్వచనీయమైన అనుభూతి అన్నారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు మాట్లాడుతూ ఒక నిరుపేద ఆదివాసీ ఎరుకల కుటుంబంలో జన్మించిన తాను ఉన్నత విద్యారంగానికి కేరాఫ్ గా ఉన్న ఓయూ ఆర్ట్స్ కళాశాలకు ప్రిన్సిపల్ గా పనిచేయడం గర్వకారణంగా ఉందన్నారు. 107 ఏళ్ల యూనివర్సిటీ చరిత్రలో ఒక గిరిజన వ్యక్తి ఆర్ట్స్ కళాశాలకు ప్రిన్సిపల్ గా నియమితులవడం ఇదే తొలిసారి అన్నారు. అంతేకాకుండా దక్షిణ భారతదేశంలోనే సీనియర్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన తొలి ఎరుకల సమాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా, ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ గా పనిచేసిన తొలి గిరిజనుడిగా ఘనతను సైతం సొంతం చేసుకున్నానని చెప్పారు. 1997లో ఓయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా చేరి, ఇప్పటి వరకు తన పర్యవేక్షణలో 15 మంది పీహెచ్డిలు, ఒకరు ఎంఫిల్ పూర్తి చేశారని పేర్కొన్నారు. తాను ఇప్పటి వరకు 12 అంతర్జాతీయ, 50 జాతీయ పరిశోధనా పత్రాలను రూపొందించానని, అయిదు పుస్తకాలను సైతం ప్రచురించానని వివరించారు. 2019లో అమెరికా చికాగోలోని ఒహియో రాష్ట్రం



సిన్సినాటిలోని షోమి యూనివర్సిటీ ఆహ్వానం మేరకు 2013లో గిరిజనులపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక సమర్పించానని చెప్పారు. గతంలో జనరల్ వార్డెన్, మెస్ వార్డెన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, అకాడమిక్ ఆడిట్ సెల్ కోఆర్డినేటర్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్, సీడీసీ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, గెస్ట్ హౌజ్ డైరెక్టర్, సీడీసీ డీన్, బీవోఎస్ చైర్మెన్, హెడ్, సికింద్రాబాద్ పీజీ కళాశాల ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ గా బాధ్యతలు నిర్వర్తించానని అన్నారు. గతంలో ఎంతో మంది గొప్పవారు పనిచేసి, కళాశాలను అభివృద్ధి చేశారని, వారి వారసత్వాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఎంతో మంది ఉద్దండులు పనిచేసిన కళాశాల ప్రిన్సిపల్గా పనిచేయడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు. విద్యార్థులు జేఆర్ఎఫ్, నెట్ అర్హత సాధించేందుకు వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు మార్గనిర్దేశం చేస్తానని చెప్పారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో ఆర్ట్స్, సోషల్ సైన్సెస్ విభాగాలు నిరాదరణకు గురవుతూ, వాటి ఉనికి ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ట్స్ కళాశాలకు ఇంజనీర్ గా వ్యవహరించిన జాస్పర్ ఫోటోను ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల ఉపాధ్యాయుల సహకారంతో ఓయుకు ఘన కీర్తి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## బస్తిలలో నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు...మంత్రి పొన్నం ప్రభాకర్

### గర్భిణీ స్త్రీ లకు తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్ఠిక ఆహారం....గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 4 ...సికింద్రాబాద్ పరిధిలోని న్యూ బొయిగుడ లోని జీ కె కాలనీ లో అంగన్వాడీ నూతన కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిషెట్టీతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు,ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ లకు చిన్నారులకు పౌష్ఠిక అహారం అందించడం తో పాటు చిన్నారులకు విద్య బుద్దులను నేర్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ లకు అన్ని విధాల అండగా ఉంటూ పసి పిల్లలకు విద్య మరియు ఆటలు కూడా నేర్పిస్తారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పీ అనిల్ కుమార్ యాదవ్ గారు, స్థానిక కార్పొరేటర్ సామల హేమ, లక్ష్మీపతి, డి ఎం హెచ్ ఓ మరియు అంగన్వాడీ అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

మందమర్రి మార్చి 4: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ సోమవారం ప్రకటనలో కోరారు,మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 5న పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఉదయం10గంటల నుండి మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆటల పోటీలో మహిళలకు మ్యూజికల్ బాల్, త్రో బాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్ ల తోపాటు స్త్రీలను గౌరవించడం ప్రపంచ ఆవశ్యకతను తెలియజేయుట అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏరియా ఉద్యోగుల భార్యలు, పిల్లలు చుట్టుపక్కల గ్రామాల మహిళలు, ఏరియాలోని మహిళలందరూ ఈ పోటీలో పాల్గొనాలని కోరారు. పోటీలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు, కన్సోలేషన్ బహుమతులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో అందజేయడం జరుగుతుందని తెలిపారు.



## దత్తాయపల్లిలో నూతన సీసీ రోడ్లను ప్రారంబించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 04 :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ రచనా శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి అనంతరం సీసీ రోడ్లను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ – ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 04 :

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలోని మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహొత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.అంతకుముందు పెద్ద పర్వతాపురం వరకు వీధి దీపాలను రామలింగంపల్లి ఎంపీటీసీ హెర్వ హేమంత్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేయగా ఆ వీధి దీపాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.



## 6 వ తేదీన భువనగిరి పార్లమెంట్ స్థాయి దండోరా సమావేశానికి మంద కృష్ణ మాదిగ రాక

### మంద కృష్ణ మాదిగ పర్యటన ను జయప్రదం చేయండి

### ఎంపస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 04 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి దండోరా నాయకుడు ఈనెల 6వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సదస్సుకు ముఖ్యఅతిథిగా మహాజన నేత ఎమ్మార్పియస్ అధినేత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు. కావునా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సదస్సు జయప్రదం చేయడం కోసం తమ తమ మండలం నుండి భారీగా గ్రామస్థాయి నుండి కార్యకర్తలను, నాయకులను తీసుకొని రాగలరు అని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, భూడిద జానీ మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,సీనియర్ నాయకులు రామగళ్ల శ్రీనివాస్ మాదిగ,పెద్దోళ్ల ప్రభాకర్ మాదిగ, కోయ బాలరాజు మాదిగ ,ఇంజ మహేష్ మాదిగ తదితరులు ఉన్నారు.



## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి చనిపోయిన చందు కుటుంబ సభ్యులను పరామర్శించి5000/-ల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 04 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గట్టు నరసింహ కుమారుడు గట్టు చందు వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి చందు చని పోయిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి ఆర్థికసాయంగా 5000/-ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కానుకుంట్ల స్వామి. ఆర్ఐ చిప్పలపల్లి యాదయ్య , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళరమేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులుకొంపెల్లి వెంకట్, కుమ్మరి కుంట్ల గణేష్, మేడి శ్రీను, కొంగరి రామచంద్రయ్య, పంది రవీందర్, మేడి చంద్రయ్య, గట్టు శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు గట్టు శంకర్, గడ్డ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కుదేలవుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం కోట్లలో నష్టాల పాలవుతున్న వ్యాపారులు



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 4తెలంగాణ రాష్ట్రంలో గడిచిన సంవత్సరం నుండి రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతుంది. ప్రభుత్వం మారిన ఇంకా రియల్ ఎస్టేట్ రంగంలో ఏమాత్రం కదలిక లేక రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టిన రియల్టర్లు ,ఇన్వెస్ట్మెంట్ పెట్టినటువంటి మామూలుమధ్యతరగతి కుటుంబాల వారు ఎంతో భాదపడుతూ వాళ్ళ కు టుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం త్వరితగతిన ఈ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టి రియల్ ఎస్టేట్ రంగాన్ని గాడిలో పెట్టా ల్సిందిగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోరుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారము యధావిధిగా కొనసాగడం వల్ల ప్రభుత్వానికి కూడా ఆదాయం, సమకూరుతుంది. రియల్ ఎస్టేట్ రంగం సానుకూలంగా సాగినప్పుడే అన్ని రకాల బిజినెస్ లు సాఫీగా సాగుతూ ఉండడంజరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగంపై దృష్టి సారించి రియల్ ఎస్టేట్ రంగాన్ని కొనసాగిస్తే ఇటు ప్రభుత్వ రంగానికి ఆదాయం లభిస్తుంది. అదేవిధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మధ్యతరగతి కుటుంబీకులకు భూములు అమ్ముకునే వారికి లాభం జరుగుతుందని రియల్ ఎస్టేట్ రంగం వేగంగా జరుగుతుంటే ఇతర వ్యాపారాలు కూడా అదే వేగంతో నడుస్తాయని వారు అంటున్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్, బిజెపి లో చేరిన బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా

శంకర్పల్లి: మార్చి 04: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్పల్లి మున్సిపాల్టీలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా సోమవారం బిజెపి లో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం శంకర్పల్లి పట్టణంలోని వాసుదేవ్ కన్నా నివాసానికి వెళ్లి వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపీపీ విష్ణు పంతులు సత్యనారాయణ లకు పార్టీ కండువాలు వేసి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరానని అన్నారు. చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని, బిజెపి బలపరిచిన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని జోస్యం చెప్పారు. ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా మరోసారి నరేంద్ర మోడీని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండల, మున్సిపల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుంభంని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 4 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని హైదరాబాదులో తన నివాసంలో కలిసి గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నిర్మాణముకు నిధులు కేటాయించాలని కోరగా వారు స్పందిస్తూ బడ్జెట్ నిధులుకేటాయించగానే మీకు అంబేద్కర్ భవనం సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు.గ్రామానికి సంబంధించిన సాగునీటి సౌకర్యం కొరకు భీమ లింగం కాల్వ పొడిగింపులో చిత్తాపురం వరకు కాల్వ మరమ్మతులు చేయించాలని, ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి ఉన్నందున ప్రత్యేక బోరు వేయించాలని కోరగా వారు స్పందిస్తూ తక్షణమే గ్రామంలో బోరు వేయించి తాగునీటి ఎద్దడి తీరుస్తానని సాగునీరు వచ్చే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో పీసరి వెంకటరెడ్డి చేగురు మచ్చగిరి ఆరూరు నరసింహ కందాటి సోమిరెడ్డి బోడ విజయ్ కుమార్ వలమాల అంజయ్య వలమాల కుమార్ లింగస్వామి రాములు ధర్మయ్య యాదయ్య దాసు పీసరి ఉప్పల్ రెడ్డి అరూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులు క్షేత్రస్థాయిలో కరువు పరిశీలన చేయాలి

### అధికారులు కరువు నష్టపరిహారం అంచనా వేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతిని భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి చేతికొచ్చేముందు ఎండుతున్న పంటను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు సోమవారం సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 4వ వార్డు కేశరాజు పల్లి లో నీరు లేక ఎండిన వరి పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ కరువు కారణంగా రైతు ఎకరానికి 25 వేల రూపాయల పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన పంట ఎండిపోయి గేదలు మేపుకోవడానికి వదిలివేయాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి ఎండిపోయిన పంటలను జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మంత్రులు రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు త్రాగునీటి కోసం నీటిని కాలువల ద్వారా చెరువులు నింపాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ నాయకులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, కేశవరాజుపల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి జనార్ధన్ రావు ,స్థానిక రైతులు ముత్తినేని పరుశరామ్, ముత్తినేని మురళి, చింతల దుర్గయ్య, చింతల రామస్వామి, చింతల మధు, వెంకన్న పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## తాజ్పూర్ గ్రామంలో
## ఎం జి ఎన్ ఆర్ సిసి రోడ్డు మంజూరు హర్షణీయం
### సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్, ఈజీఎస్ ,ద్వారా మంజూరైన సిసి రోడ్డు పనులను. స్థానిక నాయకులు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్. సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. సీసీ రోడ్డు మంజూరుకు సహకరించిన. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి, ఎంపీడీవోకు, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ర్యాకల శ్రీనివాస్




## చేవెళ్ల ట్రాఫిక్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశం

చేవెళ్ల: మార్చి 04: (వార్త మిర్రర్ న్యూస్):

చేవెళ్ల ట్రాఫిక్ సిఐ గా సోమవారం ఆయన కార్యాలయంలో వెంకటేశం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అలర్ట్ గా ఉంటుందని అన్నారు. రోడ్లపై ట్రాఫిక్ కు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు.



## యాదాద్రి అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పై సస్పెన్షన్ వేటు
### తప్పుడు నివేదిక ఇవ్వడంతో విచారణ
### జరిపిన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు సస్పెండ్ అయ్యారు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఆయనపై చర్యలకు ఉపక్రమించింది ఎన్నికల కమిషన్ కు తప్పుడు నివేదికలు ఇవ్వడంతో అడిషనల్ కలెక్టర్ పై వేటు పడింది భువనగిరి పార్లమెంటు పరిధిలో నాలుగేండ్ల నుంచి విధులు నిర్వహిస్తూ మూడేళ్లు పూర్తి కాలేదని తప్పుడు నివేదిక ఇవ్వడంతో విచారణ జరిపిన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది భాస్కర్ రావు పై సస్పెన్షన్ వేటు పడింది



## జాతీయ లైన్మెన్ దినోత్సవం
## సందర్భంగా పలువురి లైన్మెన్ లకు సన్మానం

మిర్యాలగూడ, మార్చి:-4( వార్త మిర్రర్) జాతీయ లైన్మెన్ దినోత్సవం సందర్భంగా సోమవారం లైన్స్ క్లబ్, మిల్లర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో విద్యుత్ రంగ లైన్మెన్లను శాలువాలతో సన్మానించడం జరిగింది. విద్యుత్ రంగంలో "శక్తిమాన్ గా నిస్వార్థ సెవలు అందిస్తున్న విద్యుత్ రంగ లైన్ మిన్ లకు "జాతీయ లైన్ మెన్ దినోత్సవంగా మార్చి 4 వ తేదిన ప్రకటించడం జరిగింది. లైన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్ ,మిల్లర్స్ అసోసియేషన్ బోగవెల్లి వెంకటరమణ ఉపాధ్యక్షులు గంట సంతోష్ రెడ్డి విద్యుత్ సంస్థలో పనిచేయుచున్న లైన్మెన్ లందరికీ జాతీయ లైన్మెన్ల దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేస్తూ వారు విద్యుత్తు సంస్థలో రాత్రి అనకా పగలు అనక 24 గంటలు పనిచేస్తూ వారి ప్రాణాలు అడ్డుపెట్టి కరెంటు ఇవ్వడం జరుగుతున్నది వీరికి ఎంత సన్మానాలు చేసినా ఎంత ప్రోత్సాహాలు ఇచ్చిన వీరి సేవలు మరువలేనివి అన్నారు . కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మారం శ్రీనివాస్ లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్లు సోమాచారి, లైన్ స్పెక్టర్ రామచందర్, శ్రీరాములు, మోతిలాల్, జనార్ధన్, సీతారాములు, నరేందర్ రెడ్డి, శ్రీధర్, చాంద్ పాషా, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, ఆవుల కృష్ణ, గాలిబ్, సురేందర్ రెడ్డి, వెంకటరత్నం, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ కమిషనరేట్ సరూర్నగర్
## పిఎస్ లో పోలీసులకు ఉచిత మెగా వైద్య శిబిరం
### రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
### డిసిపి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ శాంతి భద్రతలను పర్యవేక్షించే పోలీస్ సిబ్బంది ఆరోగ్య ద్రుశ్య ఎల్బి నగర్ డి సి పి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సరూర్నగర్ పోలీస్ స్టేషన్ లో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫౌండర్ శంకర్ మరియు యువత కమిటీ అధ్యక్షులు శివ నేత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముత్తూట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో బిపి, షుగర్, కిడ్నీ, గుండె, లివర్ వ్యాధులకు సబంధించిన పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహించి రిపోర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు మాధవరావు , గణేష్ బాబు , శ్రీనివాస్ , కిషన్ , సునీల్ రెడ్డి , ఆర్ ఎస్ ఎఫ్ టీమ్ వెంకటేశ్ మొదలగు పోలీస్ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది



## నరేంద్ర మోడీ గెలుపుతో మన దేశ భవిష్యత్తు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 4.నారి శక్తి వందన్ అభియాన్ లో బాగంగా సోమవారం రోజు కోరుట్లలోని భీముని దుబ్బ పదమూడవ వార్డు లో జరిగిన సమావేషానికి జగిత్యాల జిల్లా ఇన్చార్జి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ "కమలం తోనే మహిళల జోడీ – మరొక్కసారి ప్రధాని మోడీ " అని, కేంద్ర పథకాల గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నారి శక్తి వంధన్ అభియాన్ కన్వీనర్ సుధవేనీ మహేష్, బూత్ అధ్యక్షురాలు సుధవేనీ కీర్తన సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్, కస్తూరీ లక్ష్మి నారాయణ, చెట్లపెల్లి సాగర్, రాగంశెట్టి సాయి కృష్ణ, మరియు మండల నాయకులు గుగ్గిల తుక్కారాం గౌడ్, పంచరి విజయ్, వెంకటరెడ్డి రాజు పదమూడవ వార్డ్ మహిళలు లత, సారిక, జ్యోతి, వర్షిత, దివ్య, సుగుణ, సుప్రజా, అరుణ తధితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు అప్లై చేసుకోండి




వలిగొండ వార్త మిర్రర్ మార్చి 4యాదాద్రి భువనగిరి జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు అర్హత ఉండి జీరో బిల్లు రాని వారు అనుసరించాల్సినవి ఎంపిడిఓ ఆఫీసు లేదా మున్సిపల్ కార్యాలయాల్లో గృహ జ్యోతి కోసం దరఖాస్తు చేసుకోవాలి.తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, విద్యుత్ కనెక్షన్ నెంబర్లనుజతచేయవలెను.నమోదు చేసిన పిదప రసీదును ఎఈ లేదా ఈఆర్ఓ ఆఫీసులో ఇవ్వగలరు అని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి డిఈ దంతూరి మల్లీఖార్జున్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## మహిళా నాయకత్వం
## సమాజానికి అవసరం: జ్యోతి బీమ్ భరత్

శంకర్పల్లి: మార్చి 04: (వార్త మిర్రర్ న్యూస్): మహిళా నాయకత్వం సమాజానికి అవసరమని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో జ్యోతి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు మహిళ కమిటీలను వేశామని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రంగంలో వచ్చి అభివృద్ధి వైపు బాటలు వేస్తూ ఆత్మ ధైర్యంతో ముందుకు రావాలని, ముఖ్యంగా మహిళలు కూడా ప్రజాస్వా మ్యంలో ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని తెలియజేశారు. మండల, మున్సిపల్ మహిళా నాయకులు పాల్గొన్నారు.



## బాధితుడికి అండగా నిలిచిన
## మంగపేట ఎస్సై గోదారి రవి కుమార్

మంగపేట, మార్చి 4,వార్త మిర్రర్ మండలంలోని శనిగకుంట గ్రామానికి చెందిన పెద్దల దేవేందర్ ఇల్లు నిన్నటి రోజున ప్రమాదవశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ అవ్వడం వల్ల ఇల్లు కాళింది. సదరు బాధితుని కుటుంబాన్ని పరామర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుని విచారం వ్యక్తం చేస్తూ బాధితుని కుటుంబానికి అండగా నిలబడాలని తమవంతు సాయంగా పదివేల రూపాయల విలువ చేసే ఇంటి సామాగ్రి ,నిత్యావసర సరుకులు అందచేశారు



## ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ తో ఇబ్బంది పడుతున్న రైతులు
### వెంటనే సమస్య పరిష్కరించిన
### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
### ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 4 ( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల మహ్మదాబాద్ రెవిన్యూ పరిధిలో ఓవర్ లోడ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి 25 హెచ్ పి కేపాసిటి గల కొత్త ట్రాన్స్ఫుర్మారను ఏర్పాటు చేశారు. ట్రాన్స్ఫుర్మార్ ను ఎంపీపీ గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సునీత ప్రముఖరెడ్డి, ముఖ్య నాయకులు మునగాల రమణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నారాయణపుర్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, మమదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్, దంటిక నర్సింమా, మునగల గోవర్ధన్ రెడ్డి, రైతులు బైకని విజయ్, రాసమళ్ళ వీరేషం, నక్క రాములు, గుండమళ్ళ బిక్షపతి, కిష్టయ్య, కిష్ణస్వామి, తదితరులు పాల్గొన్నారు.






## సింగరేణిలో ఉద్యోగం పొందడం అదృష్టం
### ఏరియా జిఎం ఏ మనోహర్

మందమర్రి మార్చి 4: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణిలో ఉద్యోగం పొందడం ఎంతో అదృష్టమని ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు.ఏరియాలోని ఎంవిటిసి లో సోమవారం నూతనంగా సంస్థలో చేరబోయే 40 మంది జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు ఇండక్షన్ ట్రైనింగ్ క్లాసులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా నూతనంగా ఉద్యోగంలో చేరబోతున్న ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇండక్షన్ ట్రైనింగ్ క్లాసులు ఐదు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, నాలుగు రోజులు ఇంటర్నల్ ఫ్యాకల్టీ చే శిక్షణ ఇవ్వగా, ఒక్కరోజు ఎక్స్ టర్నల్ ఫ్యాకల్టీ చే శిక్షణ ఇవ్వడం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ట్రైనింగ్ క్లాస్ లో ఎలాంటి సందేహాలు ఉన్నా ఉద్యోగులు వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఎంవిటిసి మేనేజర్ శంకర్,అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్ లు పాల్గొన్నారు.



## ఎఫ్ సి ఐ గోదాముల్లో భారీ అగ్ని ప్రమాదం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 4

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి,%డ%టేకుల సోమవారం గ్రామాల మధ్యలో గల ఎఫ్ సి ఐ గోదాముల్లో భారీ అగ్ని ప్రమాదంచోటుచేసుకుంది.భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ప్రమాద స్థలానికి ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పుతున్నారు. ప్రమాదానికి కారణ వివరాలు తెలియాల్సి ఉంది.



## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి మార్చి 4: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ చంద్రశేఖర్ లు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బి బీరయ్య, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## సామాజిక బాధ్యతగా నిరుద్యోగులకు శిక్షణ

మందమర్రి మార్చి,4: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు సింగరేణి యాజమాన్యం స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చు దిశగా, సామాజిక బాధ్యతగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తుందని ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు.మంగళవారం పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రంలో సింగరేణి ఏరియా సిఎస్ఆర్,రీజనల్ డైరెక్టరేట్ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రినర్షిప్(ఆర్డిఎస్డిఇ) హైదరాబాద్ ఆద్వర్యంలో 24 మంది అభ్యర్థులకు గ్యాస్ అండ్ అర్క్ వెల్డింగ్ కోర్సులను ఆయన ఐసిడిఎస్ రీజినల్ డైరెక్టర్ కే శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్యాస్ అండ్ ఆర్క్ వెల్డింగ్ కోసం ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక నిరుద్యోగ యువత ఇటువంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఎస్డిఎస్(తెలంగాణ ఆర్డిఎస్డిఇ)జాయింట్ డైరెక్టర్ విద్యానంద్,ఎన్ఎస్టిఐఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ పికె చందేల్ ప్రమోద్,హైదరాబాద్ ఎన్టిఐ వి ట్రైనింగ్ అధికారి బి నరసింహ ప్రసాద్,ఎస్డిఎస్(హైదరాబాద్ ఎన్టిఐ వి)అసిస్టెంట్ డైరెక్టర్ సి గోపినాథ్, ఎంవిటిసి మేనేజర్ శంకర్, ఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్ లు పాల్గొన్నారు.



## దేశ ఐక్యతను కాపాడుకోవాలి

మందమర్రి మార్చి 4: వార్త మిర్రర్ ప్రతినిధి మనుషులు ఒకరిపై ఒకరు ప్రేమ కలిగి,సహోదర భావం తో మెలుగుతూ, దేశ ఐక్యతను కాపాడుకోవాలని షోలోమ్ ఫెలోషిప్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏలియా, ఉపాధ్యక్షుడు జాన్ ప్రసాద్ తెలిపారు. సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ పాస్టర్లందరు కలిసి, పట్టణ ప్రజల క్షేమము, రాబోయే లోక్ సభ ఎన్నికల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,క్రిస్టియన్స్ మందిరములపై జరుగుతున్న దాడులను ఖండించారు.పట్టణంలో దేవుని పని చేయు పాస్టర్లందరూ ట్రస్టులో సభ్యత్వం కలిగి, ట్రస్టు నిబంధనలకు అనుగుణంగా, లోబడి పట్టణ ప్రజలకు కొరకు ప్రార్థించాలని భక్తులకు, పాస్టర్లకు పిలుపునిచ్చారు.యేసుక్రీస్తు సైతం మనుషులను ప్రేమించి, వారికి క్షేమాన్ని కోరాడని జ్ఞాపకం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఆనంద్, జాయింట్ కార్యదర్శి విజయ్ కుమార్,కోశాధికారి సోలోమోను, పాస్టర్లు మైకేల్,ఉపేందర్, సోలోమోను, యేసు పాదం, విలియమ్స్, రాజు, శామ్యూల్ రాజు, జబ్బాస్ లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 4 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో 25 ఫిబ్రవరి 2024 రోజున ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చూడడానికి బెగ్గర్ లా కనిపిస్తున్న వ్యక్తి సుంకిశాల గ్రామ శివారులో గల మెగా గ్యాస్ కంపెనీ దగ్గర దాహం వేసి అక్కడ పక్కన ఉన్న పొలాల దగ్గర ఒక మందు డబ్బాలో నీళ్లు పట్టుకొని తాగి అస్వస్థతకు గురవగా అక్కడున్న స్థానికులు చికిత్స నిమిత్తం అతడిని రామన్నపేట ఏరియా హాస్పిటల్ కి తరలించారు.అట్టి వ్యక్తి సోమవారం రోజు న చికిత్స పొందుతూ మృతి చెందినాడు.ఇట్టి వ్యక్తికి సంబంధించిన సమాచారం ఎవరికైన తెలిసినట్లయితే వెంటనే వలిగొండ పోలీసు వారికి %ౄష్ట్ర% .౦91 87126 62484 ద్వార తెలియపరచగలరు. అని ఎస్ఐ డి మహేందర్ లాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.





## ఎండుతున్న పైర్లు..కన్నీళ్లు కారుస్తున్న రైతన్నలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 04 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఈ ఏడాది భూగర్భజలాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ఈ యాసంగిలో (రెండవ పంట)సాగు చేసిన వరిపొలాలు నోటి దగ్గరకు వచ్చినవి నీళ్లు లేక కళ్ళ ముందే ఎండిపోవడంతో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొంతమంది రైతులు పొట్ట దశలో ఉన్న వరిపంటను కాపాడుకోవడానికి కిరాయికి ట్యాంకర్ల ద్వారా నీళ్లు పోస్తున్నారు. కొంతమంది రైతులు వరిపంట ఎండిపోకుండా కాపాడుకోవడానికి బోరు బావులను తవ్వడం జరుగుతున్నది.సుమారుగా 400-500ల ఫీట్ల వరకు బోరు బావులు తవ్వకాలు చేసిన నిరాశే మిగిలింది.వరిపంట ఇంకను ఒక్క నెలకు పైగా నీళ్లు పారాల్సిఉందని అంటున్నారు.ఈ వరిపంట పొలాలను ఏలా కాపాడుకోవాలో తెల్వక రైతులు ఆందోళన చెందుతున్నారు.భారీ ఎత్తున ఎండీపోతున్నందున తీవ్రంగా నిరాశ నిస్పృహలకు తోడు అప్పులను ఏలా తీర్చాలో తెలియక తలలు పట్టుకుంటున్న రైతన్నలు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నామంటున్న రైతన్నలు

# ఓయూ పూర్వ విద్యార్థుల భారీ విరాళం తో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మైనింగ్ డిపార్ట్మెంట్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు

### ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ పూర్వ విద్యార్థి గోపాల్ టి.కే కృష్ణ ఓయుకు రూ.5 కోట్ల భారీ విరాళం






సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 4... ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒకే రోజు పూర్వ విద్యార్థులు, సీఎస్ఆర్ కింద వచ్చిన నిధులతో రెండు తరగతి గదుల భవన సముదాయాలకు శంఖు స్థాపన చేశారు. మైనింగ్, ఎలక్ట్రికల్ విభాగాలకు త్వరలోనే నూతన తరగతి గదుల భవనాలు అందుబాటులోకి రానున్నాయి. ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ విభాగంలో 1968లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఓ విద్యార్థి.... ఐదు కోట్ల విరాళం ప్రకటించారు. తన గురువు ప్రొఫెసర్ వై. నరసింహ్మన్ పేరుమీద ఎలక్ట్రికల్ విభాగం తరగతి గదుల సముదాయాన్ని నిర్మించాలని అమెరికాలో స్థిరపడ్డ.... గోపాల్ టి.కె. కృష్ణ ముందుకు వచ్చారు. ఇందుకు అవసరమైన పది కోట్ల రూపాయల వ్యయంలో 5 కోట్లు ఇస్తానని ప్రకటించి... ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్, రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ఆచార్య బి. రెడ్యానాయక్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఆచార్య ఇ. విద్యాసాగర్, ప్రొఫెసర్ మంగు, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు డాక్టర్ విజయ్ దేవరకొండ లతో కలిసి గోపాల్ టి.కె కృష్ణ ఇవాళ భవన నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు.మైనింగ్ ఇంజినీరింగ్ విభాగం భవనం కోసం సీఎస్ఆర్ కింద ఎన్ టి పి సి రూ.2 కోట్లు అందించింది. మైనింగ్ ఇంజినీరింగ్కు చెందిన 1960 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థి తెల్లా గోపాలరావు రూ. 85 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అలుమ్ని ఆఫ్ మైనింగ్ ఇంజనీర్స్ (ఓయూ అండ్ కే యూ ) అసోసియేషన్, అలుమ్ని అసోసియేషన్, యూసీఈ ఓయు ఫౌండేషన్తో కలిసి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల నుండి నిధులను మరింత సమీకరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ సందర్భంగా గోపాల్ టి.కె. కృష్ణ మాట్లాడుతూ... తాను చదివిన విద్యాసంస్థకు ఏదైనా చేయాలనే తన చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. ఇందుకు అవకాశం కల్పించిన ఓయూ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను చదువుకునే రోజుల్లో భోజనం చేసే క్యాంటీన్ లోనే అల్పాహారాన్ని తీసుకున్నారు. పాతజ్ఞాపకాలను నెమరువేసుకూంటూ.... తాను అనుభవించిన పేదరికాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. నాటి పేదరికం వల్లే ఈ రోజు ఇలా నిలబడగలిగానని... పేదరికం వల్లే ప్రపంచాన్ని అన్ని కోణాల్లో చూడగలిగానని వివరించారు. ఉపకులపతి ఆచార్య రవిందర్ యాదవ్ మాట్లాడుతూ... విద్యాసంస్థల్లో పూర్వ విద్యార్థులు నాల్గవ స్తంభంగా కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అకడమిక్ వాతావరణాన్ని, మౌళిక వసతులను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఐదు కోట్ల విరాళంతో చరిత్ర సృష్టించిన గోపాల్ టి కె కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో పూర్వ విద్యార్థుల సంఘాలు, ఓయూ ఫౌండేషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా గోపాల్ టి.కె కృష్ణ దంపతులను ఎలక్ట్రికల్ విభాగం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ వేర్వేరుగా ఘనంగా సత్కరించాయి. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులతో పాటు ఎలక్ట్రికల్, మైనింగ్ ఇంజినీరింగ్ మాజీ, ప్రస్తుత ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కేకే ఓసిపి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

మందమర్రి మార్చి 4: వార్త మిర్రర్ ప్రతినిధి

ఏరియాలోని కేకే ఓసిపి కార్మికులకు ఎండ తీవ్రత నుండి రక్షణ కల్పించడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన ఓసిపి ని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండాకాలం ఎండ తీవ్రత ఉన్నందున క్వారీలో అదనపు షెల్టర్లు ఏర్పాటు చేయాలని, టవల్ లు ఇవ్వాలని, మజ్జిగ ప్యాకెట్ పంపిణీ చేయాలని, క్వారీలో మంచినీటి సదుపాయం కొరకు కుండలు ఏర్పాటు చేయాలని కోరారు. రెస్ట్ షల్టర్ పైన తుంగ గడ్డి వేసి చల్లదనం కల్పించాలన్నారు. మహిళా కావలసిన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హెచ్ఈఎంఎం సెక్షన్ లో ఉన్న టెక్నికల్ సిబ్బందికి పనిముట్లు పెట్టుకోవడానికి పెట్టలు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్లో మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేయాలని కోరారు. వివిధ సమస్యలపై ఆయన ఓసిపి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఓసిపి పిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్, నాయకులు గుమాసా తిరుపతి ఓసిపి పిట్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అర్జున్ రావుకు అభినందించి పుష్పగుచ్చనందించిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ శివకుమార్**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 4... ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ గా ఇటీవల నియమితులైన ప్రొఫెసర్ కూతాడి అర్జున్ రావు కు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్ర క్రాంతి మరియు గబ్బెట్ట సాగర్ తది ఇతరులు కలవడం జరిగింది.

## ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలి

### మునిసిపల్ చైర్మన్, భార్గవ్



గత ఆర్థిక సంవత్సరం బకాయిలు 16 కోట్లు

మిర్యాలగూడ, మార్చి 4:- (వార్త మిర్రర్) మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను వడ్డీపై 90శాతం రాయితిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పన్నులు చెల్లించి అభివృద్ధికి తొడ్పడాలని మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. సోమవారం జారీ చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీలలో ఆస్తిపన్ను చెల్లించేందుకు 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ ఫిబ్రవరి 27న జిఓ ఆర్టీ నెంబర్ 101ను మునిసిపల్ పరిపాలన శాఖ జారీ చేసిందని ఆయన తెలిపారు. మిర్యాలగూడలో 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు సుమారు 16 కోట్ల రూపాయలు బకాయిలున్నారని అందులో 8.20 కోట్ల రూపాయలు వడ్డీ అని అయితే జారీ అయిన జిఓ వల్ల మునిసిపాలిటీకి రూ82లక్షలు మాత్రమే వస్తాయని, మిగతా రూ.7.4కోట్ల రూపాయల మేర పన్నుదారులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూలు ప్రత్యేక కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నామని ఆయన అన్నారు.



## తెలంగాణ ప్రాంతానికి చేనేత యూనివర్సిటీ ఇచ్చినందుకు నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు

### సంస్థాన్ బిజెపి మండల నాయకులు

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 4( వార్త మిర్రర్ ):తెలంగాణ ప్రాంతానికి చేనేత యూనివర్సిటీ ఇచ్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి చేనేత తరపున భారతీయ జనతా పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ భారతదేశ చరిత్రలోనే స్వాతంత్రం వచ్చిన ఇన్ని సంవత్సరాలలో ఏనాడు కూడా చేనేత గురించి ఒక రోజుని కేటాయించాలని ఏ ప్రధానమంత్రి ఆలోచించలేదు కానీ మన ప్రధానమంత్రి మోడీ గతంలో చేనేత దినోత్సవాన్ని ప్రకటించి చేనేత కార్మికుల యొక్క ఆకాంక్షను తీర్చడం జరిగింది మరోసారి ఇప్పుడు చేనేతకు యూనివర్సిటీని ఇచ్చి చేనేత పని పని పట్ల వారికున్న ఉదార స్వభావాన్ని మరొకసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిజెపి సూర పెల్లి శివాజీ,వార్డు మెంబర్ వంగరి రఘుపతి, ఓబిసి మోస్ట్ రాష్ట్ర కార్యదర్శి తంగళ్ళ సత్తయ్య,దాసోజు వెంకటాచారి, భాస్కర్ నరసింహ,నందగిరి జగత్, జక్కర్తి బిక్షం, సురి రాజు, ఏనుగు బుచ్చిరెడ్డి, కట్కూరి భాస్కర్, కుర్ర శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులను తీర్చిదిద్దెందుకు కే బి సైనిక్ విద్యాసంస్థలు ఎంత గానో కృషి చేస్తున్నాయి

### - జస్టిస్ వెంకటేశ్వర్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని, విద్యార్థులను తీర్చిదిద్దెందుకు కే బి సైనిక్ విద్యాసంస్థలు ఎంత గానో కృషి చేస్తున్నాయని జస్టిస్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జెఎమ్ఆర్ గార్డెన్ లో కెబి విద్యాసంస్థల యాజమాన్యం నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి,డా"వంగీపురం శ్రీనాథ్ చారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రపంచాన్నే గడగడలాడించిన మాయదారి మహమ్మారి కరోనా సమయంలో కూడా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం ఎంతో ఓర్పుగా ఆన్లైన్ క్లాసుల్లో టీచర్లకు సహకరించారని, ఈ నేపథ్యంలోనే తమ పిల్లల చదువులు ముందుకు కొనసాగాయని, ఇందుకు ప్రతి ఒక్క తల్లిదండ్రులను అభినందిస్తున్నామని వారు తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జోరుగా అక్రమ ఇసుక రవాణా

## ఇసుక అక్రమ రవాణా పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్

### బెజ్జంకి కోహెడ,పోలీసుల దాడులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 4

సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో మోయతుమ్మెద నుండి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్ లను,కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్లపల్లి శివారులో ఒక ట్రాక్టర్ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది, బెజ్జంకి,కోహెడ పోలీసులు కలసి రెండు ట్రాక్టర్లు పట్టుకున్నారు.అనంతరం ట్రాక్టర్ లను పట్టుకొని పోల్స్ స్టేషన్ కి తరలించారు. అనంతరం బెజ్జంకి, కోహెడ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, బెజ్జంకి, కోహెడ పోలీసులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు.ఈ తనిఖీలలో బెజ్జంకి,కోహెడ మండలములోని పోలీసులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన డీసీఎం ఒకరు మృతి



చింతపల్లి,వార్తమిర్రర్ మార్చ్ 4 హైదరాబాద్ ? నాగార్జున సాగర్ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిడి పాండురంగారెడ్డి సోమవారం ఉదయం హైదరాబాదు నుండి టీఎస్ 07%ఎజీ%1318 నెంబర్‌గల బుల్లెట్ వాహనంపై తన స్వగ్రామమైన కుర్మపల్లి గ్రామానికి వెళ్తుండగా మల్లేపల్లి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న టీఎస్ 07%బషీ 264నెంబర్ గల డీసీఎం వ్యాను చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గేట్ సమీపంలోహైదరాబాదు నుండి ఎదురుగా వస్తున్న బుల్లెట్ ద్విచక్రవాహనాన్ని డీసీఎం వ్యాన్ బలంగా ఢీ కొట్టింది.దీంతో సమ్మిడి పాండురంగారెడ్డి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చింతపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతదేహానికి పంచనామ నిర్వహించి ఎస్ ఐ యాదయ్య, ఏఎస్ఐ చంద్రారెడ్డిలు మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ఎన్ఆర్ఈజీఎస్ నిధులచే సిసి రోడ్ల పనులు ప్రారంభించిన ఎంపీపీ గుప్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 4 ( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంలో ని

మల్లారెడ్డిగూడెం, రాజన్న బావి,, మహమ్మాదాబాద్ గ్రామాలలో ఎంపీటీసీ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్స్ నిర్మాణా పనులకు ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ నర్రి పావని నరసింహా తో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మండల సీనియర్ నాయకులు జింకల మారయ్య, మల్లేపల్లి ప్రముఖ రెడ్డి ,మునగాల రమణారెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, నల్లబోతు సురేష్, పందుల లింగస్వామి, మహేష్, బాతరాజు అంజయ్య,మీనా రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ అంజయ్య , గోవర్ధన్ రెడ్డి, విజయ్, చంద్రయ్య, నర్సింహ, ఐలయ్య, గంట పరమేష్, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఏఐటీయూసీ నీ బద్నాం చేయడం మానుకోవాలి

మందమర్రి మార్చి 4: వార్త మిర్రర్ ప్రతినిధి

ఇటీవల ఏరియా స్టోర్ లో కాంట్రాక్ట్ సూపర్వైజర్ కు సింగరేణి కార్మికుడికి జరిగిన వ్యక్తిగత గొడవల్లో అనవసరంగా ఏఐటీయూసీ యూనియన్ ను, స్టోర్స్ పిట్ కార్యదర్శిని బద్నాం చేయడం సరికాదని ఇలాంటి పద్దతులు మానుకోవాలని ఏఐటీయూసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు జెట్టి మల్లన్న,వి ప్రభాకర్ లు డిమాండ్ చేశారు..సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నిజా నిజాలు తెలుసుకోకుండా ఏరియా స్టోర్స్ ఏఐటీయూసి పిట్ కార్యదర్శిని బద్నాం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేయకుండా,నిజ నిజాలు తెలుసుకొని స్పందించాల్సిందిగా సూచించారు. కాంట్రాక్ట్ సూపర్వైజర్, సిఐటియు నాయకుడు ఇద్దరు కలిసి ఏఐటీయూసీ పై,స్టోర్స్ పిట్ కార్యదర్శి పై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. ఇదే కాంట్రాక్ట్ సూపర్వైజర్ గతంలో స్టోర్స్ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించకుండా, వారిని వేధింపులకు గురి చేసినప్పుడు సిఐటియు నాయకుడు ఏం చేశాడని ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికులపై సిఐటియు కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గత రెండు నెలలుగా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు అందడం లేదని, కాంట్రాక్ట్ సైతం రావడం లేదని, ఇటువంటి కార్మిక సమస్యలపై పోరాడాల్సిందిగా సూచించారు. కార్మికుల సమస్యలపై సిఐటియు చిత్తశుద్ధిగా పోరాడితే వారితో పాటు కలిసి పోరాటం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని,కానీ ఇటువంటి చర్యలకు పాల్పడి, ఏఐటీయూసీ ని బద్నం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. తక్షణమే ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శికి,ఏఐటీయూసి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి దళితుల సీలింగ్ అసైన్డ్మెంట్ భూములలో నిర్మాణము చేపట్టిన మానెపల్లి వజ్రాల వ్యాపారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చెయ్యాలి

### "మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 04 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ సోమవారం రోజు జిల్లా కాలక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి గతములో దళితుల సీలింగ్ అసైన్మెంట్ భూములలో నిర్మాణము చేపట్టిన మానెపల్లి వజ్రాల వ్యాపారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి దళితుల అసైనీలకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం భూముల ధరలను ఇప్పించి న్యాయం చేయాలని డిమాండ్.మేము చేయు విజ్ఞాపన పత్రము ఏమనగా, యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పడిగిపల్లి గ్రామ పరిధిలో హైద్రాబాద్కు చెందిన "మానెపల్లి వజ్రాల వ్యాపారి" గతంలో ఆ గ్రామ పరిధిలో గల సీలింగ్ అసైన్ పట్టా భూములను ధళితులకు పట్టాలు ఇచ్చినటువంటి భూములను హైద్రాబాద్కు చెందిన మానెపల్లి వజ్రాల వ్యాపారి రామారావు అతని కుమారులు కలిసి దళితులకు అసైన్ చేసిన సీలింగ్ పట్టా భూములపై రిలిజియస్, ఎండోమెంట్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వ సంబంధిత అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా గుడి నిర్మాణం చేస్తున్నారు. కాని సీలింగ్ అసైన్మెంట్ పట్టాలు కల్గిన మాకు అన్యాయం జరుగుతుంది.అంతేగాక ప్రొహిబిషన్ అసైన్డ్ మెంటు యాక్ట్ ప్రకారం గతంలో దళితుల జీవనోపాధి కోసం సీలింగ్ పట్టాలు మంజూరు చేసిన వారికి విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతున్నాము. సర్వే నెం. 61, 62, 63 (రైల్వే ట్రాక్) ఎంత మేరకు భూమి పోయింది. అదే విధంగా సర్వే నెం. 64, 75, 76, 86, 100,114, 126లో ఎంత ప్రభుత్వ భూములు ఉండెను. ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రతి సర్వే నెంబర్ పైన పేర్కొనబడిన విధంగా సమగ్ర సర్వే జరిపి దళితుల భూములను పరీక్షించాలని దళితుల ఐక్యవేదిక కోరుతుంది. అదే విధంగా గుడి నిర్మాణములో భూములు కోల్పోతున్న దళిత కుటుంబాలకు ప్రస్తుత మార్కెట్ ప్రకారం ధర కట్టించి మమ్ములను ఆదుకోవాలని కోరుతున్నాము.

## కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల సంక్షేమపథకాలు

### ప్రతిగడపగడపకు తీసుకెళ్లాలిలి

### రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

### కాంగ్రెస్ పార్టీ మంచాల మండల అధ్యక్షుడువింజమురి రాంరెడ్డి



వార్తమిర్రర్ మంచాల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 4మంచాల మండలం లోని దండేటికార్ పంక్షన్ హాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి మంచాల మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ బ్యాంకు డైరెక్టర్లు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామాల్లో ఉండే సమస్యలు సమావేశంలో మండల అధ్యక్షుడు రాంరెడ్డి దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వింజమురి రాంరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలకు ఎలాంటి సమస్య ఎదురైన నా దృష్టికి తీసుకురావాలి నేను కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏదైనా పెద్ద సమస్య ఎదురైతే మన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తాను అని అన్నారు ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారంటీల పథకాల గురించి పూర్తిస్థాయిలో ప్రచారం చేయాలి రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి భువనగిరి పార్లమెంట్ స్థానం బారి మెజార్టీతో గెలిపించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మరోసారి మన సత్తా ఏమిటో చూపించాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాజీసర్పంచులు ఎంపీటీసీలు మంచాల మండలం కో ఆప్షన్ సభ్యుడు, మంచాల మండలం సొసైటీ బ్యాంక్ డైరెక్టర్లు మంచాల మండలం కిసాన్ సేల్ అధ్యక్షుడు మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ఆర్ ఆర్ యువసేన మండలం అధ్యక్షుడు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశంలో పాల్గొన్నారు.

## మేడిగడ్డ కాదు మేడిపండు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 04(వార్త మిర్రర్):

మేడిగడ్డ ప్రాజెక్టు మేడిపండు లాంటిదని, పాపాల పుట్ట అని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం విమర్శించారు. సోమవారం ఆయన బయ్యారం క్రాస్ రోడ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్ట 50 మీటర్ల వరకు మాత్రమే డ్యామేజీ అయిందని దానిని మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు ఇవ్వచ్చని విడ్డూరంగా మాట్లాడటం కేటీఆర్ తెలివితక్కువ తనానికి నిదర్శనం అన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ప్రభుత్వంలో మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి అవినీతి చేసి, ఇప్పుడేమో మొసలికన్నీరు కారుస్తున్నారన్నారు. ఒక పిల్లరు కుంగితే ఇంత రాద్ధాంతమా అంటున్న కేటీఆర్ కు బుద్ధి ఉందా అని అన్నారు. ప్రతిపక్ష నాయకులకు సిగ్గు, శరము ఉంటే కేసిఆర్ కాలు ఒకటి తీసేయండి రెండో కాలుపై ఎంత వేటు పడుతుందో కేటీఆర్ కి అర్థమవుతుందన్నారు. ప్రాజెక్టులపై దోచుకునే కాడికి దోచుకున్నారని, ఇప్పుడు శ్రీరంగ నీతులు వల్లిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు నీతిమంతులైతే మేడిగడ్డ పిల్లరు ఎందుకు కుంగిందో చెప్పగలరా.. ప్రాజెక్టును పనికి రాకుండా చేసినారు.. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన మీకు ప్రభుత్వంపై అవాకులు చవాకులు మాట్లాడే అంత సీన్ లేదంటూ ఫైర్ అయ్యారు. మీరు చేసిన ప్రాజెక్టుల పై, మా కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రజలు అర్థం చేసుకొని 2023 డిసెంబర్ మూడో తారీఖున మిమ్ములను ప్రజలు ఇంటికి పంపించారని డిసెంబర్ మూడో తారీకు నుంచి ఈరోజు వరకు ఓటమిని జీర్ణించుకోలేక ప్రజలకు తప్పుడు సంకేతాలు చేరేలా మాట్లాడుతున్నారని మీరు ప్రాజెక్టులపై సందర్శించేటప్పుడు మీ వెనక ఎంత బలం ఉన్నదో ప్రజలకు అర్థమైందని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏది మాట్లాడినా అబ్బర పోతున్నారని ఇకనైనా మీ బుద్ధిని మార్చుకొని ప్రభుత్వం చేసే పనికి సహకరించాలని గత పది సంవత్సరాల మీ పాలనలో అత్యధిక సంపన్నమైన తెలంగాణను అప్పుల ఊబిలో ముంచి మరో 25 సంవత్సరాలు కష్టపడి మీరు చేసిన అప్పులు మా ప్రభుత్వం చెల్లించిన కూడా ఇంకా అప్పులు మిగిలే ఉంటాయని దేశంలో ఉన్న అతి అనుభవం ఉన్న ఇంజనీర్ల సలహాలు సూచనలు పాటించకుండా కేసీఆర్ ఇంజనీర్ల వ్యవహరించి ప్రాజెక్టుపై నిధులు దుర్వినియోగం చేసి ఉన్నారు దాని ఫలితమే మేడిగడ్డ విఫలమని దాని ఫలితమే 1,40,000 కోట్లు ప్రజలపై భారం మోపారు మీ అవినీతికి నిదర్శనం ప్రజాధనం దుర్వినియోగం చేసినారు ప్రాజెక్టుపై ఏ ముఖము పెట్టుకొని సిగ్గు లేకుండా తిరుగుతున్నారు కేంద్ర నిపుణులు మేడిగడ్డ ప్రాజెక్టు పై పరిశోధనలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందజేశారని ఉపయోగం లేదని నిపుణులు చెప్పిన వినకుండా ఇప్పుడేమో మూరు?డిలా మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వానికి మీరు ఎవరు సలహాలు సూచనలు ఇవ్వడానికి ప్రభుత్వం సముచిత ఆలోచనతో అభివృద్ధి పైపు వెళు తుంది. సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలను ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాల వైపు దూసుకు వెళ్తున్నారు దానికి నిదర్శనం ఆరు పథకాలు అని కేటీఆర్ మీ తప్పుడు ఆలోచనలు మా ముఖ్యమంత్రి కి అవసరం లేదు నైతికంగా ప్రజలలో నమ్మకం కెసిఆర్ కుటుంబ సభ్యులపై లేదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారా శంకర్, వీరముష్టి నరసింహారావు, పరిశిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి 27వ వర్ధంతి

దేవరకొండ మార్చి 04 వార్త మిర్రర్ ::దేవరకొండ తాలుకా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి 27వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై, రైతాంగ,కార్మికుల సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ తాలూకాలో అనేక పోరాటాలు చేసి అనేక సమస్యలను పరిష్కరించరాని నిరంతరం ప్రజల్లో వుంటూ ప్రజల మనిషిగా ఉన్నారని ఆదర్శ కమ్యూనిస్టు గా ఉన్నారని వారి పోరాటాలను, త్యాగాలను నేటి తరం ఆదర్శంగా తీసుకొని రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు ఎండి మైనోద్దీన్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి,నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు,నాయకులు ఎండి మైనోద్దీన్, కిన్నెర యాదయ్య,నీలా వెంకటయ్య,పగిళ్ళ బుచ్చయ్య,కందుకూరి శ్రీను, జూలూరి జ్యోతిబసు,ఎం చంద్రారెడ్డి, లింగంపల్లి వెంకటయ్య,ఎండి జాకీర్, తోటపల్లి నగేష్,రాజమల్లయ్య,ఎస్ పాండు, వి బక్కయ్య, ఎన్ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు..

## లైన్స్ క్లబ్ మండల అధ్యక్షులుగా గడ్డం సతీష్ కుమార్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,, మార్చి 04(వార్త మిర్రర్):

లయన్స్ క్లబ్ పినపాక మండల అధ్యక్షులుగా ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన గడ్డం సతీష్ కుమార్ ఎగగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా కార్యదర్శిగా నరేందర్, కోశాధికారిగా బుస్సి శ్రీను తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు గడ్డం సతీష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజులలో కూడా లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకు మరిన్ని సేవలు అందిస్తామని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.



## దేశ్పాండే ఫౌండేషన్ బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం

సంస్థాన్ నారాయణపూర్, సెప్టెంబర్ 4( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపుర్ మండల అల్లందేవిచెర్వు గ్రామంలో ప్రపంచ వన్య ప్రాణులు దినోత్సవం సందర్భంగా పియు కోఆర్డినేటర్ ఏర్పుల లింగస్వామి మాట్లాడుతూ అంతరించిపోతున్న ఎన్నో జీవజాతులు కనుమరుగైపోతున్నాయి అయితే రోజురోజుకు పెరుగుతున్న మానవ అవసరాల దృష్ట్యా అటవీ ప్రాంతాలను నరికి వేయడం వాతావరణ కాలుష్యం జీవజాతులు సహజ వనరులు జీవ వైవిధ్యం క్షీణించిపోతున్నాయి ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో కలకల్లాడే అటవీ ప్రాంతాలు రాను రాను తగ్గిపోతూ ప్రమాద స్థాయికి చేరుకున్నాయి వాటిని గుర్తించి మళ్ళీ జీవవైద్యని పెంపొందించుకోవాలని కృషి చేయాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ స్టాప్ గడ్డం శ్రీకాంత్ కక్కిరేని బిక్షపతి, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ను సన్మానించిన ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ప్రభాకర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 4 ...తార్నాక లోని సి ఎస్ఐఆర్... ఐఐసిటి కి సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ను బిజెపి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మల్క కొమరయ్య తదితరులు కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.





## 40 శాతం ఫిట్మెంట్ మంజూరు చేయాలి

రంగారెడ్డి : శంకర్పల్లి :మార్చ్ 4 : ( వార్త మిర్రర్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యా య పెన్షనర్లకు 40 శాతం ఫిట్మెంట్ సిఫారస్ చేయాలని టిఆర్టిఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రతిపాదించింది.పి ఆర్ సి ప్రతిపాదనలను టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ కుమార్ మరియు ప్రధాన కార్యదర్శులు కావాలా అశోక్ కుమార్ మరియు గౌరవ అధ్యక్షులు మానేసి ప్రతాప్ రెడ్డి కి సమర్పించారు ఐదు రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్ధరణ జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ పునరుద్ధరణకు సిఫారసు చేయాలన్నారు గురుకులాలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు మినిమం పే స్కేలు నగదు రహిత వైద్య చికిత్స కోసం సిఫారచాలని కోరారు.గ్రాట్యుటీ 40 లక్షలకు పెంచాలని, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ స్కేళ్లను 5/10/15/20/25 ఏళ్లుగా మారుస్తూ ( ఎస్ పి పి / ఐఐబి )ఎస్ పి పి టు బి 25 సంవత్సరాలకు అమలు చేయాలని వారు కోరారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు టిఆర్టిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు షడ్రక్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ సమతా మేడం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొమ్ము లోకేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి కుశాల్ జామ



## భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం బిజెపి జాయింట్ కన్వీనర్ గా సేతి మహేష్ నియామకం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 4... సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బిజెపి అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ సమక్షంలో బీజేపీ సికింద్రాబాద్ నియోజక వర్గ జాయింట్ కన్వీనర్ గా సేతీ మహేష్ ను నియమించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, మహేష్ ను శాల్వాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ మహంకాళి జిల్లా బీజేపి అధికార ప్రతినిధి శారదా మల్లేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఆర్ఎంపి డాక్టర్లపై దాడులను అరికట్టాలి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్04:ఆర్.ఎం.పి వైద్యులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలవాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపి వెల్ఫేర్ అసోసియేషన్,ఫస్ట్ ఎయిడ్,హోం నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి వినతిపత్రం సమర్పించారు.రవాణా శాఖ మంత్రిని కలిసి మాపై జరుగుతున్న దాడుల గురించి మొరపెట్టుకున్నారు.మంత్రి సానుకూలంగా స్పందించి మా కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో ప్రకారం అండగా ఉంటామని,సంబంధిత మంత్రితో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రాజు, స్టేట్ కన్వనర్ పబ్బా చంద్ర శేకర్,కూచన సమ్మయ్య జనరల్ సెక్రెటరీ యోగిస్వర్,ప్రవీణ్ సింగ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ విష్ణు,పల్లేపాటి దామోదర్,వెంటేశం,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టెట్ నిర్వహించి డిఎస్సి నిర్వహించాలి బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్

దేవరకొండ మార్చి 04 వార్త మిర్రర్ బిఈడి, టిటిసి పూర్తి చేసిన అభ్యర్థులకు టెట్ నిర్వహించిన తర్వాత డిఎస్సి నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్ డిమాండ్ అన్నారు సోమవారం పట్టణంలో బీసీ విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఈడి, టిటిసి పూర్తిచేసిన నిరుద్యోగులు టెట్ నిర్వహించకుండా డిఎస్సి నిర్వహిస్తే చాలామంది డిఎస్సి రాయడానికి అవకాశం లేకుండా అవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు... బిఈడి, టిటిసి పూర్తి చేసిన అభ్యర్థులు నష్టపోతారు, టెట్ నిర్వహించిన తర్వాతనే డిఎస్సి నిర్వహించాలి లేకుంటే బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో భూతరాజు అనిల్, సురేష్ కుమార్, భానుప్రకాష్ తదితరులున్నారు..



## యువజన కాంగ్రెస్ బలోపేతం కొరకు కృషి చేయాలి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి మార్చి 4 వార్త మిర్రర్::కొండమల్లేపల్లి మండల యువజన కాంగ్రెస్ కమిటీని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ సూచనల మేరకు కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజరమేశ్ యాదవ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొర్ర రాంసింగ్, దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆదేశాల మేరకు నూతన కమిటీ ని మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్ ప్రకటించడం జరిగింది. మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పిల్లి కృష్ణ యాదవ్, యేకుల అనిత,ప్రధాన కార్యదర్శులుగా బొడ్డుపల్లి రామకృష్ణ, రామావత్ రమేష్, నేనావత్ శ్రీను, నిరంజన్ గౌడ్ ,గ్యార పనిరాజ్ , అందుగుల సరిత నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన వారికి కొండ మల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి నియామక పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి,వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, కొండ మల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, చింత కుంట్ల మాజీ ఉపసర్పంచ్ యేకుల సురేష్, కొర్ర గణేశ్, రామవత్ మోహన్, అంజి, నరేందర్, ఎరుకుండ రాము, సేవ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలుగా బౌద్ధ నగర్ కార్పొరేటర్ కంది శైలజ నియామకం ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను కలిసిన కంది శైలజ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చ్ 4.... ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేస్తూ బీ ఆర్ ఎస్ నాయకత్వం విధానాల పట్ల నిబద్ధతతో వ్యవహరించే నేతలకు తాము తగిన సమయంలో తగిన గుర్తింపును కల్పిస్తామని సికింద్రాబాద్ ఏం ఎల్ ఏ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ జీ హెచ్ ఏం సి స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం ఆమె సీతాఫలమండీ కార్యాలయంలో పద్మారావు గౌడ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆమెకు పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా శుభా కాంక్షలు తెలిపి అభినందించారు. పార్టీ నేతలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## డిసిఎంలో అక్రమంగా తరలిస్తున్న 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

దామరచర్ల, మార్చి 4:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలంలోని వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద సోమవారం తెల్లవారుజామున ఆంధ్రకు అక్రమంగా డీసీఎంలో తరలిస్తున్న 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. టి ఎస్ 05యూ డి 0066 నెంబర్ గల డీసీఎం వాహనంలో ఇరువురు వ్యక్తులు నల్లగొండ సమీప గ్రామాల నుండి సేకరించిన 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు తరలిస్తుండగా పక్క సమాచారంతో సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇ.రవికుమార్ తెలిపారు.



## శివ స్వాములకు అన్నదానం మహాదానం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 04చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో నూతన శివాలయం లో ఆరుట్ల పద్మ శంకరయ్య దంపతులు కుమారుడు శివకృష్ణ చేతుల మీదుగా శివ స్వాములకు అన్నదానంచేయడం జరిగింది. తనంతరం వారు మాట్లాడుతూ శివదీక్ష స్వాములకు అన్నదానం చేయడం మాకు మా కుటుంబానికి ఎంతో సంతోషకరమని ఆ పరమశివుడు మమ్ములను నా కుటుంబాన్ని చల్లగా చూడాలని భగవంతుని కోరుకుంటున్నాము. కార్యక్రమంలో గురు స్వాములు ఆదిమూలం శంకర్, జూన్ శంకరయ్య, కుక్కల నరసింహ,తోటి రమేష్, భీమగోని శ్రీరాములు, భారతరాజ్, వెంకటరమణ, వీరమల్ల దాసు, సాయి, మధు,విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్ కుమార్ శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు..



## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను, కూలీల సమస్యలను పరిష్కరించాలి

### జూకంటి పౌలు

ఆలేరు వార్త మిర్రర్ మార్చి 04: ఉపాధి హామీ కూలీలకు ప్లే స్లిప్పులు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని పటేల్ గూడెంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని పరిశీలించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరము ఉపాధి హామీ పనికి నిధుల కోత విధిస్తూ, కొత్త కొత్త జీవోలను విడుదల చేస్తూ, చట్టాన్ని నీరుగాలుస్తున్నారు. వారం వారం చేసిన పని డబ్బులు చెల్లించాలని, ఉన్న మూడు నాలుగు నెలలు గడుస్తున్న డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని, పని ప్రదేశం దగ్గర త్రాగడానికి మంచినీళ్లు లేక మరియు మెడికల్ కిట్లు లేక, చంటి పిల్లల్ని ఎత్తుకోవడానికి నీడ లేక ఎండ లో నే పనిచేసుకుంటు ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరానికి ?200 పని దినాలు కల్పించాలని రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు మంజూరు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ ఒడుగుల శ్రీనివాస్ బీమగానే లత బొల్లం విజయ బాలగోని భారతమ్మ పిక్కమంగా నిలిగొండ పూలమ్మ కాలు అనిత గౌతమి సరితమ పిక్క మమత బండ వెంకటేష్, బొమ్మ కంటి సత్య గోసుగంటి భాగ్య ఎంటిక పద్మ ఉప్పలమ్మ కవిత నిలుగొండ మంజుల లక్ష్మి కొత్త లత తదితరులు పాల్గొన్నారు.



## శివదీక్ష స్వాముల శ్రీశైల జ్యోతిర్ముడి యాత్రను ప్రారంభించిన. వెన్ రెడ్డి రాజు

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 04

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్ననూతన శివాలయం శివదీక్ష స్వాములు శ్రీశైలం వెళుతున్న సందర్భంగా శ్రీశైల జ్యోతిర్ముడి యాత్రను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నరసింహ, జూన్ శంకరయ్య,తోటి రమేష్, భీమగోని శ్రీరాములు, భారతరాజ్, వెంకటరమణ,వీరమల్ల దాసు, సాయి, మధు, విగ్నేష్,భాను, అర్చకులు సంతోష్ కుమార్ శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టరేట్ ముందు మార్చి 7 న వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్షను జయప్రదం చేయండి ఎంఏ ఇక్బాల్ వేదిక జిల్లా కన్వీనర్




ఆలేరు వార్త మిర్రర్ మార్చి 04: మార్చి నెల ఏడో తారీఖున జిల్లాలోని వక్ఫ్ భూముల సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని అనేక గ్రామాలలో అన్యాక్రాంతమవుతున్న వందలాది ఎకరాలవక్ఫ్ భూముల ను కాపాడాలని, జిల్లాలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం వక్ఫోర్డు అధికారుల అవినీతి వల్ల భూమి కబ్జా చేయబడుతుందని, భూములను కాపాడవలసిన అధికారులు అవినీతి మత్తులో తూగుతున్నారని, ఈ అవినీతి అధికారుల వల్ల వందలాది సంవత్సరాలుగా ఉన్న ముస్లిం ప్రజల సమిష్టి ఆస్తి భవిష్యత్తులో కనుమరుగవుతుందని, దీని కాపాడవలసిందిగా కోరుతూ, మార్చి నెల ఏడవ తారీఖున జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా వ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనారిటీల వక్ఫ్ బోర్డ్ కు సంబంధించిన భూ సమస్యలపై మైనార్టీలతో కలిసి సామూహిక నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ భూములను కాపాడడం కోసం వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములను సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని భూ కబ్జాదారుల చెరువులో ఉన్న భూమిని విడిపించాలని కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఈ భూముల విషయంలో కబ్జాదారులకు అండగా నిలుస్తుందని అన్నారు.

## ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేసిన,సిపిఎం పార్టీ నాయకులు ఎండి పాషా

### అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### మున్సిపల్ పరిధిలో ఉన్న చెరువులకు

### బసవపురం,ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించారు




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 04 భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ చౌటుప్పల్ మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మున్సిపల్ కార్యదర్శి బండారి నరసింహ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని లక్కారం చెరువులోకి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అందించాలని అన్నారు. తంగడపల్లి చెరువులోనికి చర్లగూడెం ప్రాజెక్టు నుండి సాగు త్రాగు నీరు అందించాలి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అంగడి స్థలాన్ని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి గాంధీ పార్క్ స్థలాన్ని సర్వే చేసి పార్కు అభివృద్ధి చేయాలని ప్రారంభించి పనులను పూర్తి చేయాలని మున్సిపల్ కేంద్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు దండు అరుణ్ కుమార్,ఆకుల ధర్మయ్య, కమిటీ సభ్యులు బత్తుల దాసు, ఉష్కాగుల శీను, బావులపల్లి స్వామి, చీకూరి ఈదయ్య, బొమ్మకండి కృష్ణ,నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొజ్జ బాలయ్య, కొంగరి కనకయ్య, చికూరి ఈదయ్య, నెలకంటి నరసింహ, గుణమోని రాములు, ఏనుగుల యాదయ్య, జాజుల బిక్షపతి,శంకర్ రెడ్డి, చింతల సత్తిరెడ్డి, బాత్తుల సత్య,తూర్పునూరి మల్లేశం, ఎస్కే బాబు,దాడి సురేందర్ రెడ్డి, మాచర్ల వెంకటేశం, బాల్య ప్రశాంత్, కలకుంట్ల శివ, ఇసాటి శంకర్ రెడ్డి, కంచర్ల స్వామి,బొడ్డు రాజు,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, వీరమల్ల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు